సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి: 17 సంచిక: 86

పేజీలు: 08 వెల: రూ.2:00

హైదరాబాద్ బుధవారం 25 మార్చి 2026

Published from Hyderabad, Vijayawada.




## పీజీ వైద్యసీట్ల కౌన్సిలింగ్ పొడిగింపు అసాధ్యం

### తేల్చిచెప్పిన సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ,మార్చి24(సాక్ష్యం): తెలుగు రాష్ట్రాల్లోని పీజీ వైద్య విద్యార్థులకు, ముఖ్యంగా మేనేజ్‌మెంట్ కోటా సీట్ల కోసం ఎదురుచూస్తున్న వారికి సుప్రీంకోర్టు తీర్పు పెద్ద షాక్‌గా మారింది. పీజీ వైద్య సీట్ల భర్తీకి సంబంధించి కౌన్సెలింగ్ గడువును పొడిగించే ప్రసక్తే లేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. మిగిలిపోయిన పీజీ వైద్య సీట్ల భర్తీ కోసం మిగతా 5 లో..



## 4473 ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల విడుదల

### హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ గౌతం


హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లుల విడుదలకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని అందులో మిగతా 2 లో..



## మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్‌కే ప్రతిష్ట

### మరోమారు మంత్రి పదవిపై రాజగోపాల్

హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): కాంగ్రెస్ హైకమాండ్ తనకు మంత్రి పదవి ఇస్తామని గతంలో హామీ ఇచ్చిందని ఆ పార్టీ ఎమ్మెల్యే మిగతా 2 లో..



## మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

- క్రిష్టియానిటిలో కుల వ్యవస్థ లేదు
- క్రిష్టియన్ మతం స్వీకరిస్తే ఎస్సీ, ఎస్టీ హక్కులు ఉండవు
- హిందువుల, సిక్కు, బౌద్ధ మతస్థులకే కుల హక్కులు
- ఏపి హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం కోర్టు

2 లో

## కోవిడ్ తరహా సంక్షోభం రానుందా!!?

- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు
- నేడు అఖిలపక్షంతో ప్రభుత్వం భేటీ?
- పరిస్థితులపై మోడీకి ట్రంప్ ఫోన్



న్యూఢిల్లీ,మార్చి24(సాక్ష్యం): పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల అంశంపై సమీక్ష నిర్వహించే నేపథ్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియా అంశంపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగించిన విషయం తెలిసిందే. సోమవారం లోక్‌సభలో, ఇవాళ మిగతా 5 లో..

## ఎపిలో ఉగ్రలింకుల కలకలం

### విజయవాడలో ముగ్గురు యువకుల అరెస్ట్

విజయవాడ ,మార్చి24(సాక్ష్యం): ఏపీలో ఉగ్రలింకులు కలకలం రేపాయి. ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధాలున్నాయనే అనుమానంతో విజయవాడలో ముగ్గురు యువకులను ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వించిపేటకు చెందిన ఇద్దరు 21 ఏళ్ల యువకులతో మిగతా 2 లో..

## కొనసాగలేను

- జీవన్‌రెడ్డితో ఫలించని పీసీసీ చీఫ్ దౌత్యం
- పార్టీ వీడొద్దని కోరిన మహేశ్ గౌడ్
- నిర్ణయం ఎవరి చేతుల్లోనూ లేదన్న జీవన్ రెడ్డి
- తనను పార్టీలో కావాలనే దూరం పెట్టారన్న ఆవేదన
- నేడు పార్టీ కార్యకర్తలతో భేటీకి పిలుపు



జగిత్యాల,మార్చి24(సాక్ష్యం): తన పదేళ్ల ఒంటరి పోరును పార్టీ అధిష్ఠానం చిన్నచూపు చూసిందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పీసీసీ చీఫ్ పదవి రాకున్నా.. పార్టీ అధికారంలోకి వచ్చినందుకు సంతోషపడ్డానన్నారు. మంగళవారం జగిత్యాలలోని తన నివాసానికి పార్టీ అధిష్ఠానం పంపిన దూతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో తనది పూలబాట కాదని.. ముళ్ల బాట అని స్పష్టం చేశారు. పీసీసీ చీఫ్ కాబట్టి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి, సీఎల్పీ లీడర్ కాబట్టి భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారన్నారు. కానీ తాను శాసన మండలిలో నేతను అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గుర్తు చేశారు. మరి తనకెందుకు అన్యాయం చేశారంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను ఈ సందర్భంగా జీవన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. పార్టీ మిగతా 5 లో..

## చులకనగా చూడకండి

- బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని బీఆర్ఎస్
- ఏం తప్పు చేశామని అంతలా విమర్శలు
- విద్యార్థులకు అల్పాహారం ఇవ్వడం తప్పా
- మహిళలను కోటీశ్వరులను చేయాలనుకోవడం తప్పా
- బీమా పథకంలో ఆదుకోవాలనుకోవడం సరికాదా
- బడ్జెట్ ప్రతులు చించి ఎందుకు పారిపోయారు
- గతంలో అసెంబ్లీలో మాట్లాడే పరిస్థితి ఉండేదా
- బడ్జెట్‌పై చర్చలో బీఆర్ఎస్‌పై భట్టి చురకలు



హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): బడ్జెట్‌లో మేం ఏం తప్పు చేశామని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇవ్వడాన్ని కూడా ఓర్వలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించడం నేరమా అని నిలదీశారు. కుటుంబంలో పెద్ద మరణిస్తే.. ఆ కుటుంబ పరిస్థితి తలకిందులైపోతుంది. అలాంటి కుటుంబాలకు ఆర్థిక సమస్యలు ఉండకూడదని బీమా కల్పించాం. సంక్షేమ మిగతా 2 లో..

## త్వరలో 'సాదాబైనామా ' పరిష్కారం

- కొనుగోలుదారు అఫ్గిడవిట్ ఇస్తే సరిపోతుంది
- దరఖాస్తుదారులకు మేలు జరిగేలా జీఓ 76
- శాసన మండలిలో మాత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): రాష్ట్రంలో 2020 నుంచి పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను వీలైనంత త్వరితగతిన పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ, ఆనాటి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం సాదబైనామాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించిందని, కానీ 2020 ఆర్.ఓ.ఆర్. చట్టంలో పరిష్కారం మార్గం చూపించలేదన్నారు. భూ భారతి చట్టంలో ఈ సమస్యకు పరిష్కారం చూపించడం జరిగిందని, అయితే కొనుగోలుదారు అమ్మకం దారు ఇద్దరి నుంచి అఫ్గిడవిట్ తీసుకోవాలన్న నిబంధనను మిగతా 2 లో..

## ఈవీ వాహనాలపై 20శాతం డిస్కౌంట్

- పెద్ద ఎత్తున ఈవీ ఛార్జింగ్ సెంటర్లు ఏర్పాటు
- ముందుకు వచ్చిన మహింద్రా, తదితర కంపెనీలు
- తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల మిగతా 5 లో..





ఇది ఎలా పనిచేస్తుంది:

- బ్యాంకులు కస్టమర్ల కెవైసీ సమాచారాన్ని సంగ్రహించి సెంట్రల్ కెవైసీ రికార్డ్స్ రిజిస్ట్రీ (సీకెవైసీఆర్)లో అప్‌లోడ్ చేస్తాయి
- కస్టమర్‌కు 14-అంకెలు గల సంఖ్య కేటాయించబడుతుంది
- ఈ 14-అంకెల సంఖ్య ద్వారా ఇతర ఆర్థిక సంస్థలు కస్టమర్ యొక్క ప్రస్తుత కెవైసీ రికార్డులను పొంది బ్యాంకు ఖాతా తెరవడానికి లేదా రీ-కేవైసీకి ఉపయోగించవచ్చు




మీ సీకవైసీ నంబర్ పొందేందుకు :

మీ బ్యాంక్‌ని సంప్రదించండి **లేదా** 7799022129 కి ఒక మిస్డ్ కాల్ ఇవ్వండి **లేదా** https://ckycindia.in ను సందర్శించండి

మరిన్ని వివరాలకు సందర్శించండి,
https://rbikehtahai.rbi.org.in/CKYCR

అధికారిక వాట్సాప్ నంబర్లు
99990 41935 / 99309 91935

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

# సంపాదకీయం

## సీట్లు పెరిగితే రాజకీయ పార్టీలకు పండగే !

రాజకీయ పార్టీలు కోరుకున్నట్లుగానేడిలీమిటేషన్‌కు రంగం సిద్ధం అవుతోంది. దీంతో పార్లమెంట్ సీట్లు, అసెంబ్లీ సీట్లు పెరగడం ద్వారా రాజకీయ పార్టీలకు బహుళ ప్రయోజనం కలుగనుంది. ఆయా పార్టీలకు మరికొందరు ఎంపిలు, ఎమ్మెల్యేలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పునర్విభజన జరితే బాగా ఆనందించేది రాజకీయ పార్టీలు తప్ప ప్రజలు కాదు. ఈ విభజన ద్వారా సీట్లు పెకిగితే ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రాజకీయ నాయకుల్లో రిజర్వేషన్లు పెట్టాలి. గతంలో ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన వారు మరోమారు ఆ పదవులకు అనర్హులుగా ప్రకటించాలి. ఈ బిల్లులో అలాటి ప్రతిపాదన ఏదైనా పెడితే మంచిది. కేవలం రెండు టర్మ్‌లే పదవి అన్న రూల్ రావాలి. కానీ ఈ చట్టం తెస్తున్నవారు, తేవాలని కోరుకుంటున్న వారంతా పదవులకు అతుక్కుపోయిన వారే. అందువల్ల ఇప్పట్లో ఇది సాధ్యం కాదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు పెరిగితే దేశం మీద మరింత ఆర్థిక భారం పడనుంది. వారి జీతభత్యాలు, పెన్షన్లు తడిసి మోపెడు అవుతాయి. ఇదంతా ప్రజలు కట్టే పన్నులనుంచే చెల్లిస్తారు. కనీసం ప్రజాప్రతినిధులకు జీతభత్యాలు, పెన్షన్లు లేకుండా చేసినా మంచిదే. రెండేసి పెనషన్లు ముందుగా ఎత్తేయాలి. అదికూడా చేస్తారని అనుకోవడానికి లేదు. దేశం ఏమయినా ఫర్వాలేదు..వీరికి జీతాలు, పెన్షన్లు రావాల్సిందే. అయితే మహిళా రిజర్వేషన్ల వల్ల వారి సీట్లు పెరగడం, వారి ప్ఆరతినిధ్యం పెరగడం ఒక్కటే ఆనందించదగ్గ విషయం. ఇకపోతే దేశంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనను 2011 జనాభా లెక్కల ఆధారంగా జరిపించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే.. లోక్‌సభలో, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం కోటా కల్పించే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని కూడా 2011 జనాభా లెక్కల ఆధారంగా అమలు చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే ఈ మేరకు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఈ బిల్లుల ఆమోదం కోసం శని, ఆదివారాలు కూడా పార్లమెంట్ సమావేశాలు జరిపించాలని, అవసరమైతే సమావేశాలను ఏప్రిల్ 2 నుంచి మరో వారం వరకు పొడిగించాలని ప్రభుత్వం భావిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపును వ్యతిరేకించడంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీని ప్రకారం ప్రతి రాష్ట్రంలోనూ ఇప్పుడున్న నియోజకవర్గాల్లో 50 శాతం అదనంగా నియోజకవర్గాలు చేరే అవకాశాలున్నాయి. ఫలితంగా లోక్‌సభ సభ్యుల సంఖ్య 816కు చేరే అవకాశం ఉంది. 816 సీట్లయితే.. అందులో 273 సీట్లు మహిళలకు రిజర్వు అవుతాయి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. తెలంగాణలో లోక్‌సభ సీట్లు 25 లేదా 26కు, అసెంబ్లీ సీట్లు 178 లేదా 179కి పెరిగే అవకాశాలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 25 నుంచి 37-38కి, అసెంబ్లీ సీట్లు 262-263కు పెరగొచ్చు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దీనిపై తెలుగుదేశం, బిజూ జనతాదళ్, వైసీపీ, శివసేన (యూబీటీ), మజ్లిస్ తదితర పార్టీలతో చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో డిలిమిటేషన్ కూడా ఉంది. తెలుగు రాష్ట్రాల రాజకీయ నేతలు ఎంతో కాలంగా డీలిమిటేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, సీట్ల పెంపు అన్నీ కూడా 2029 సాధారణ ఎన్నికల నుండి అమలులోకి రానున్నాయి. ఈ పరిణామంతో ఇరు రాష్ట్రాల్లోని ప్రధాన రాజకీయ పార్టీల్లో నూతనోత్సాహం నెలకొంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే లెక్కలు వేసుకుంటున్నారు. నాయకులు కూడా ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటారు. బిజెపి కూడా యా రాష్ట్రాల్లో సీట్లు పెరగాలని, తమ ప్రాతినిధ్యం కూడా పెరగాలని కోరుకుంటోంది. ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా లోక్‌సభ మరియు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను 50 శాతం మేర పెంచాలని కేంద్రం భావిస్తోంది. దీనికి సంబంధించిన బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టేలా పావులు కదుపుతోంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా లోక్‌సభ స్థానాలు 543 నుండి 816కి పెరుగుతాయి. అన్ని రాష్టాల్లోని మొత్తం అసెంబ్లీ స్థానాలు 4,123 నుండి 6,185కి చేరుతాయి. ఇకప ఎపిలో ప్రస్తుతం ఉన్న 175 నుండి 263కి పెరుగుతాయి.ప్రస్తుతం ఉన్న 25 ఎంపి స్థానాలు 38కి పెరుగుతాయి. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 నుండి 179కి పెరుగుతాయి. లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 17 నుండి 26కి పెరుగుతాయి. నియోజకవర్గాల పునర్విభజనకు 2011 లేదా 2027 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకునే అవకాశం ఉంది. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశవ్యాప్తంగా జనగణన పక్రియ పూర్తి కానుంది. ఆ నివేదిక రాగానే పునర్విభజన పనులను వేగవంతం చేయాలని అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్టాలకు సీట్ల పెంపులో అన్యాయం జరుగుతుందనే ఆందోళన ఉంది. అయితే, అన్ని రాష్టాల్లోనూ సమానంగా 50 శాతం సీట్లు పెంచడం ద్వారా ఈ వ్యత్యాసాన్ని తగ్గించవచ్చని కేంద్రం అంచనా వేస్తోంది. ఈ ప్రతిపాదనపై ప్రతిపక్ష కాంగ్రెస్ మరియు ఇతర మిత్రపక్షాల స్పందన ఎలా ఉంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అయితే పెంపుదల అందరూ కోరుకుంటున్నదే కనుక ఇందులో ఏకాభిప్రాయం తప్పకుండా వస్తుంది. మిగా విషయాల్లో కానరాదు.

## ఎపిలో ఉగ్రలింకుల కలకలం

మొదటిపేజీ తరువాయి..

పాటు, భవానీపురానికి చెందిన 20 ఏళ్ల యువకుడిని అరెస్టు చేసి రహస్యంగా విచారిస్తున్నారు.దేశవ్యాప్తంగా ఉగ్రమూలాలపై కేంద్ర నిఘా సంస్థల హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు నిరంతర నిఘా పెట్టారు. ఇందులో భాగంగా సోషల్‌మీడియా కార్యకలాపాలపైనా దృష్టిసారించారు. ఈ క్రమంలో ముగ్గురు యువకులు ఉగ్రవాద సంస్థలకు అనుకూలంగా పోస్టులు పెడుతున్నట్లు గుర్తించారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన ఇంటెలిజెన్స్ పోలీసులు.. వారి నివాసాల్లో సోదాలు నిర్వహించారు. అనంతరం వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. కాగా, విదేశాల్లో ఉగ్రవాద చర్యలకు ఆకర్షితులై సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టినట్లుగా ముగ్గురు యువకులు ప్రాథమిక విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీరిని రహస్యప్రదేశంలో విచారిస్తున్నారు. వీరికి ఏ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయి? వీరిని ఉగ్రవాదం వైపు ఎవరు ప్రేరేపిస్తున్నారు? వీరికి సోషల్‌మీడియా లింకులు ఎలా వస్తున్నాయన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. విజయవాడ టెర్రర్‌కు హైదరాబాద్‌తో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఉగ్ర కార్యకలాపాలతో సంబంధాలు ఉన్నాయని అనుమానిస్తున్న ముగ్గురు యువకులకు హైదరాబాద్‌కు చెందిన మహిళతో సంబంధాలు ఉన్నట్లుగా సమాచారం.

## మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

**క్రిష్టియానిటిలో కుల వ్యవస్థ లేదు**
**క్రిష్టియన్ మతం స్వీకరిస్తే ఎస్సీ, ఎస్టీ హక్కులు ఉండవు**
**హిందువుల, సిక్కు, బౌద్ధ మతస్థులకే కుల హక్కులు**
**ఎపి హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం కోర్టు**

న్యూఢిల్లీ,మార్చి24(సాక్ష్యం): మతమార్పిడికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మతం మారిన ఎస్సీలకు ఆ హోదా ఉండదని స్పష్టం చేసింది. క్రిష్టియన్‌లోకి మారిన వారికి ఎస్సీ కింద లభించే వెసులుబాటు ఉండదని తేల్చింది. మతం మారితన తరవాత అట్రాసిటీ చట్టం కింద కేసులపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని స్పష్టం చేసింది. హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఆ హక్కులు పొందుతారని పేర్కొంది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చింతాడ ఆనంద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టి.. మంగలశారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డితో పాటు స్థానికులు అభ్యంతరం తెలిపారు. వారిపై అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆనంద్ కేసు పెట్టారు. ఆ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి, స్థానికులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చింతాడ ఆనంద్ పాస్టర్‌గా పనిచేస్తుండటంతో క్రైస్తవుడవుతారని.. రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలకు సంబంధం ఉండదని రామిరెడ్డి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. పుట్టుకతో హిందువు అయినా.. క్రైస్తవం స్వీకరించడంతో ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆయనకు వర్తించవని, ఫిర్యాదు చట్ట వ్యతిరేకమని.. తమపై పెట్టిన కేసుకు విచారణార్హత లేదని



వాదించారు. రామిరెడ్డి తరఫు న్యాయవాదుల వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. క్రైస్తవ మతంలో కులవ్యవస్థ లేదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికే ఎస్సీ హక్కులు పొందే అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా మతం మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది. పాస్టర్ ఆనంద్ దశాబ్దానికి పైగా క్రైస్తవంలో ఉన్నారని.. తిరిగి మారలేదని నిరూపణ అయిందని ధర్మాసనం పేర్కొంది.

# చులకనగా చూడకండి

మొదటిపేజీ తరువాయి..

పథకాల గురించి చెబుతుంటే.. వినడానికి బీఆర్ఎస్‌కు సమయం లేదా? క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కావాలని ఉద్యోగులు పదేళ్ల నుంచి అడుగుతూనే ఉన్నారు. గతంలో వారు మాట్లాడేందుకు కూడా భయపడే పరిస్థితి కల్పించారు. గతంలో నేను ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. డిప్యూటీ సీఎం హోదాలో బడ్జెట్ ప్రవేశ పెడితే.. బడ్జెట్ పత్రాలు చించి సభ నుంచి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ సభ్యులు చెప్పిందే మేం వినాలి.. వినకపోతే మేం వెళ్లిపోతామంటున్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చులకనగా చూడకండి అంటూ భట్టి చురకలంటించారు. రైతు భరోసా పథకాన్ని బీఆర్ఎస్ ఎన్నికల స్కీమ్‌గా మార్చుకుంది. 2018లో ప్రజలు ఓట్లేసేందుకు క్యూలైన్‌లో ఉండగా.. రైతు భరోసా నిధులు జమచేశారు. మేం ఎప్పుడూ ఎన్నికల కోసం రైతు భరోసా నిధులు జమచేయలేదు. రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం. రైతులకు ఉచిత కరెంట్ పథకం పేటెంట్ హక్కు మాదే. వ్యవసాయాన్ని పండగలా చేసిందే కాంగ్రెస్. మా ప్రభుత్వం రాగానే రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసింది. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదన్నదే బీఆర్ఎస్ ఆలోచన అంటూ దుయ్యబట్టారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే మా లక్ష్యం అని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో భట్టి విక్రమార్క ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలను, ఉద్యోగులను నిర్బంధించిన వారు.. ఇప్పుడు ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బ్జడెట్‌ను వినే ఓపిక లేక సభ నుంచి వెళ్ళిపోవడం వారి అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న నాకు జరిగిన అవమానాలు రికార్డుల్లో స్పష్టంగా ఉన్నాయి. ప్రజల సమస్యల కోసం మైక్ అడిగితే ఇవ్వని వారు, నేడు మేము ప్రతి అంశానికి సమాధానం ఇస్తామన్నా వినకుండా పారిపోతున్నారని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, తమ ఆలోచనలన్నీ ప్రజల అవసరాల చుట్టూనే తిరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని భట్టి తెలిపారు. ఏదైనా కారణంతో ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకూడదన్న ఉద్దేశంతో రూ. 1.20 కోట్ల ప్రమాద భీమా కల్పించామని, దీనివల్ల 7.50 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని వివరించారు. గతంలో ఉద్యోగులను హౌస్ అరెస్టులు చేసి, భయం భయంగా బతికించిన బీఆర్ఎస్ నేతలకు ఈ సంక్షేమం ఇష్టం లేకే సభను వీడారని విమర్శించారు. పేద విద్యార్థులు ఖాళీ కడుపుతో బడికి రావద్దన్న ఆలోచనతో పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగిజావ అందించాలని నిర్ణయించామన్నారు. అంతేకాకుండా, ఇంటర్ విద్యార్థులకు కూడా మొట్టమొదటిసారి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయబోతున్నామని, ఈ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్షం బ్జడెట్ కాగితాలు చించి చెవిలో పెట్టుకుని వెళ్ళిపోయారని ఎద్దేవా చేశారు. వ్యవసాయాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని చెబుతూ, ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు రూ. 14 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని



తెలిపారు. రైతు భరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని, గత ప్రభుత్వంలాగా ఓట్ల కోసం ఔటర్ రింగ్ రోడ్డును కుదువబెట్టి డబ్బులు పంచే సంస్కృతి తమది కాదని హితవు పలికారు. సన్నధాన్యం పండించే రైతులకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటామని భరోసా ఇచ్చారు. మత, ప్రాంత భేదం లేకుండా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ. 5 లక్షల ప్రమాద భీమా కల్పించామని, ఇందిరమ్మ ఇళ్ళు, గృహజ్యోతి, ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి పథకాల కోసం రూ. 50 వేల కోట్లు కేటాయించామని భట్టి విక్రమార్క వివరించారు. వ్యక్తులుగా తాము చిన్నవాళ్ళం కావచ్చు కానీ, తాము చేపట్టిన ప్రజాస్వామ్య పక్రియను మన్నించి చర్చలో పాల్గొనాల్సింది పోయి, 'ఆడలేక మద్ధెలో ఓడు' అన్నట్టుగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు కోసం తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఆయన ప్రసంగాన్ని ముగించారు.

## త్వరలో 'సాదాబైనామా' పరిష్కారం

మొదటిపేజీ తరువాయి..

పొందుపరచడంవల్ల క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురవుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని కొనుగోలుదారు నుంచి మాత్రమే అఫిడవిట్ తీసుకోవాలని నిర్ణయించామని, ఈ మేరకు జీ.ఓ. 76 ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 9 లక్షలకు పైగా దరఖాస్తును పెండింగ్ లో ఉన్నాయని, వీటన్నింటికీ పరిష్కారం లభించబోతుందని తెలిపారు.నక్షా లేని 413 గ్రామాలకు గాను 5 గ్రామాలల్లో ప్రయోగాత్మకంగా రీ సర్వే నిర్వహించామని, ఇందులో ప్రతీ సర్వే నెంబర్ కు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ కేటాయించడం జరిగిందని అన్నారు. త్వరలో హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో ప్రతీ జిల్లలో 70 గ్రామాల్లో భూ సర్వే నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. దశల వారిగా భూ సర్వే నిర్వహించి భూధార్ ను ఇస్తామని, రాష్ట్రం లోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని చేలిపారు. ధరణి పోర్టల్ లోని లోసగులను ఆసరాగా చేసుకొని కొంత మంది మీ-సేవ నిర్వాహకులతో కలిసి 3.99 కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేశారని, దీనిపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించామని తెలిపారు. తప్పుచేసిన వారి నుంచి ఆ సొమ్మును రికవరీ చేస్తామని ప్రకటించారు. ఇందులో అధికారుల పాత్ర ఉంటే ఏ స్థాయిలో ఉన్నా కూడా ఉ



పేక్షించబోమని తెలిపారు. శాసన మండలిలో సభ్యులు తాతా మధుసుదన్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఆనాడు ధరణి పోర్టల్ ను నాలుగు గోడల మధ్య ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా అర్ధరాత్రి తీసుకొచ్చారని, దీని వల్లే కొత్తగా భూ సమస్యలు పుట్టుకొచ్చాయని విమర్శించారు. ధరణి పోర్టల్ లో 40, 41 మాడ్యుల్స్ ఉంటే భూ భారతి పోర్టల్ లో 6 కు కుదించామని, ధరణి పోర్టల్ ను అర్ధరాత్రి ఒక్కరోజు మార్చేది కాదని, దశలవారీగా మార్పులు చేసుకుంటూ వస్తున్నామని, ఈ ఏప్రిల్ చివరి నాటికి పూర్తి స్థాయిలో భూ భారతి పోర్టల్ ను తెస్తామని తెలిపారు.

## 4473 ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల విడుదల

మొదటిపేజీ తరువాయి..

భాగంగా 4473 మంది కి రూ.48.79 కోట్లను విడుదల చేసినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ విపి గౌతం తెలిపారు. ప్రతివారం ఇండ్ల నిర్మాణ దశలను బట్టి లబ్దిదారులకు బిల్లులను విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. గత వారానికి సంబంధించి రూఫ్ లెవల్ వరకు నిర్మాణాలు పూర్తి చేసిన 1969 మంది లబ్దిదారులకు రూ.17.23 కోట్లు, స్లాబు పూర్తి చేసిన 2504 మందికి రూ.31.56 కోట్లు విడుదల చేశారు. ఇందిరమ్మ



ఇండ్ల పథకంలో భాగంగా లక్ష ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్న లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని ఆ దిశలో ఫలితాలు సాధిస్తున్నామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఇంతవరకు లబ్దిదారులకు రూ.5376.22 కోట్లను విడుదల చేసినట్లు ఎండి శ్రీ గౌతం వివరించారు. ఇంటి నిర్మాణపు పురోగతిని బట్టి విడతల వారీగా లబ్దిదారులకు రూ.5 లక్షలను అంద చేస్తున్న సంగతి తెలిసిందే. ఇంతవరకు బేస్ మెంట్ నిర్మాణం పూర్తి అయిన వాటికి రూ. 2125.98 కోట్లు, గోడలు పూర్తి అయి రూఫ్ లెవల్ వరకు వచ్చిన ఇండ్లకు రూ.1518.51 కోట్లు, స్లాబ్ పూర్తి అయిన వాటికి రూ.1731.73 కోట్లు విడుదల చేశామని ఆయన తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 2.65 లక్షల ఇండ్ల పనులు ప్రారంభంగా కాగా, వాటిలో ఇంతవరకు 1,13,365 ఇండ్ల స్లాబు పూర్తి అయ్యిందని, 34,552 ఇండ్లు రూఫ్ లెవల్ (గోడల నిర్మాణం పూర్తి) దశలో ఉన్నాయని, మరో 61 వేల ఇండ్ల బేస్ మెంట్ నిర్మాణాలు పూర్తి అయ్యాయని ఆయన వివరించారు.

## మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్‌కే ప్రతిష్ట

మొదటిపేజీ తరువాయి..

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి గుర్తు చేశారు. తనకు పదవి ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ ప్రతిష్ట పెరుగుతుందని అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు గతంలో హామీనిచ్చిన అధిష్టానం ఇపుడు ఏం చేస్తుందో తెలియదన్నారు. నేను మంత్రి పదవి కోసం పాకులాడడం లేదు. ఏ పదవి లేకున్నా రాజగోపాల్ రెడ్డికి ప్రజల్లో తగిన గౌరవం ఉంటుందన్నారు. నాకు మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే నా లాంటి తెలంగాణ ఉద్యమకారుల సేవలు అవసరమన్నారు. తనకు రేవంత్ రెడ్డితో ఎలాంటి ఇబ్బంది లేదని.. నిన్న ముఖ్యమంత్రితో ప్రత్యేక భేటీ లేదు, ఎదురుపడితే పలకరించుకున్నామని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఇవాళ కేటీఆర్‌తో కూడా సాధారణంగా అన్ని విషయాలపై మాట్లాడానన్నారు.మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ అధిష్ఠానం గతంలో కూడా హామీ ఇచ్చిందని వ్యాఖ్యానించారు. హై కమాండ్ ఇప్పుడు ఏం చేస్తుందో తెలియదని చెప్పుకొచ్చారు. తాను మంత్రి పదవి కోసం పాకులాడటం లేదని పేర్కొన్నారు. ఏ పదవి లేకున్నా తనకి ప్రజల్లో తగిన గౌరవం ఉంటుందని స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్‌కి, రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే తన లాంటి తెలంగాణ ఉద్యమకారుల సేవలు అవసరమని తెలిపారు. తనకు సీఎం రేవంత్‌రెడ్డితో ఎలాంటి ఇబ్బంది లేదని క్లారిటీ ఇచ్చారు. నిన్న సీఎంతో ప్రత్యేకంగా ఏం భేటీ లేదని, ఎదురుపడితే పలకరించుకున్నామని చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్‌తో ఇవాళ కూడా సాధారణంగా అన్ని విషయాలపై మాట్లాడానని వివరించారు. 2018 ఎన్నికల్లో 88 సీట్లు వచ్చిన తర్వాత కూడా 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తీసుకోవడం తప్పని కేటీఆర్‌కు చెప్పానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.



# మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు

సాక్ష్యం న్యూస్, మార్చి 24, పాలేరు: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించిన తెలంగాణ ఆంటీ నార్ కొటిక్స్ బ్యూరో ఈగల్ టీం సీఐ శ్రీనివాసరావు.
ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం లో నాలుగు గ్రామాలైన సుబ్లేడ్ బీరోలు పిండిప్రోలు తిరుమలాయపాలెం గ్రామపంచాయతీల పాలకవర్గం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈగల్ టీం సీఐ శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈగల్ టీం సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత భవిష్యత్తును చిదిమేస్తున్న మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం ఎక్సైజ్ శాఖ ఈగల్ టీం అధికారులు పిలుపునిచ్చారు రేపటి ఆరోగ్యవంతమైన సమాజం కోసం గుడుంబా గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గ్రామస్తులకు పాఠశాల విద్యార్థులకు యువతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు ఏర్పాటు చేశామని ప్రస్తుత సమాజంలో యువత గంజాయి మరియు ఇతర మత్తుపదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని కేవలం చట్టాల వల్ల మాత్రమే కాకుండా ప్రజల్లో మార్పు వచ్చినప్పుడే మాదక ద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టగలమని గ్రామాల్లో గుడుంబా తయారీ లేదా గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సై కూచిపూడి జగదీష్ ఎక్సైజ్ ఎస్సై సాయిబాబా ఫారెస్ట్ ఆఫీసర్ రామారావు తహసిల్దార్ లూథర్ విల్సన్ ఎంపీడీవో సీలర్ సాహెబ్ ఎంఈఓ శ్రీనివాసరావు ఏవో సీతారాంరెడ్డి మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కృప ఉషశ్రీ సుబ్లేడ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసుంధర సుబ్లేడ్ గ్రామ సర్పంచ్ స్వాతి సుమన్ రెడ్డి బీరోల్ గ్రామ సర్పంచ్ దేవ బిక్షం తిరుమలాయపాలెం గ్రామ సర్పంచ్ ధారావత్ సుజాత గ్రామ పాలకవర్గ వార్డు సభ్యులు గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్లు ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం

## అర్హులైన జర్నలిస్టులకు కార్డుల మంజూరు .. ఏప్రిల్ మొదటివారంలో తిరిగి సమావేశం



హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): హైదరాబాద్‌లోని ఎఫ్‌డీసీ బోర్డు రూమ్‌లో ఈ రోజు రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. ప్రెస్ అకాడమీ, ఎస్ఎంఏసీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సమాచారపౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్, ఎస్ఎంఏసీ కో–చైర్‌పర్సన్ సీహెచ్ ప్రియాంకతో కలిసి అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. అక్రిడిటేషన్ కోసం జర్నలిస్టులు సమర్పించిన దరఖాస్తులను కమిటీ సభ్యులు సమగ్రంగా పరిశీలించారు. జర్నలిస్టుల నుంచి అందిన ప్రతి దరఖాస్తును కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు కార్డు మంజూరులో ఎలాంటి లోపం ఉండదని స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ కమిటీ సమావేశాన్ని వచ్చే నెల మొదటివారంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంకా దరఖాస్తు చేసుకోని అర్హులైన జర్నలిస్టులు ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. జిల్లాల వారీగా కలెక్టర్లు పంపే 'జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)' ప్రతిపాదనలను కూడా పరిశీలించి ఆమోదం తెలుపుతుందని వెల్లడించారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లను కోరారు. సమాచారపౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ డి.ఎస్. జగన్ పాటు ఇతర కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఓవర్సీస్ పథకంతో 2వేల మందికి లబ్ది

హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): విదేశీ విద్య ఉపకార వేతనాల పథకాన్ని ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. 2023 నుంచి ఇప్పటి వరకు అంబేడ్కర్ ఓవర్సీస్ పథకం ద్వారా సుమారు 2వేల మంది విద్యార్థులకు విదేశీ విద్య ద్వారా ఉపకార వేతనాలు చెల్లించామని చెప్పారు. శాసనసభ ప్రశ్నోత్తరాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. దీనికోసం ఇప్పటి వరకు రూ.607 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. విదేశాల్లో చదువుకునే వారికి ఈ పథకం కింద నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వమే ఫీజు చెల్లిస్తుందని చెప్పారు. అంతకుముందు కేటీఆర్ మాట్లాడుతూ 2025 అక్టోబర్‌లో విదేశీ విద్య ఉపకార వేతనాలు ఇస్తామని చెప్పినా ఇవ్వలేదన్నారు. విదేశాలకు వెళ్లిన విద్యార్థులు దీనికోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. అక్కడ ఫీజులు కట్టలేక.. ఇక్కడికి రాలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం దీన్ని ప్రాధాన్య అంశంగా తీసుకుని అమలు చేయాలని కోరారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ విదేశీ విద్య ఉపకార వేతనాలు ఎస్సీ వర్గాలకే మేలు చేస్తాయన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను వంద శాతం అమలు చేయాలని.. దీంతో ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు.

# క్షయవ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తం అవసరం

**వ్యాధి లక్షణాలు గుర్తించి చికిత్స తీసుకోండి**

**ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందిస్తోంది**

**నాపా ప్రతినిధుల అవేర్‌నెస్ కార్యక్రమం అభినందనీయం**

**వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**



హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): క్షయవ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. ఇది సమాజానికి పట్టిన చీడ అన్నారు. కేం÷-దర రాష్ట్ర ప్రభుత్వాలు క్షయవ్యాధి న ఇవారణకు అనేక చర్యలు తీసుకుంటున్నా..మళ్లీ ఇది విజృంభించడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. క్షయ లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం ఉచిత వైద్యం అందిస్తోందని అన్నారు. అంతర్జాతీయ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి మాట్లాడారు. అనుమానం ఉన్న ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలన్నారు. లేకుంటే ఒకరి నుంచి మరొకరికి ఇది వ్యాప్తి చెంది సమాజానికి సవాల్ చేయగలదన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో యువ పల్మనాలజిస్టులు చేపట్టిన చైతన్య కార్యక్రమాన్ని మంత్రి అభినందించారు. ప్రతి ఒక్కరూ ఇలా చైతన్యం చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ క్రమంలో సామాజిక బాధ్యతగా గుర్తించిన యువ వైద్యులు ఓ బృందంప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, చైతన్యం చేయడానికి పూనుకున్నారు. హైదరాబాద్ నగరంలో పెద్ద ఎత్తు ప్రచార కార్యక్రమాలకు దిగారు. మంగళవారం ప్రపంచ టిబి దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో చైతన్యం కోసం వాకథాన్ నిర్వహించారు. ఆదివారం సంజీవయ్యపార్క్‌లో నిర్వహించిన వాకథాన్‌తో పాటు మంగళవారం కెబిఆర్ పార్క్‌లో కూడా దీనిని నిర్వహించారు.
న్యూ ఏజ్ పల్మనాలజిస్ట్స్ అసోసియేషన్ కోర్ కమిటీ నాపా ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టింది. ఇందులో ప్రముఖ పల్మనాలజిస్టు డాక్టర్లు డా. అంకిత్ కోట్ల, డా. వివేక్ వర్ధన్ వీరపనేని,డా. బి. అనిరుధ్,డా. రోహిత్ రెడ్డి,డా. గోవర్ధన్ రెడ్డి, డా. కె. ప్రశాంత్ ,డా. ఉపేంద్ర, డా. ఓబుల్ రెడ్డిలు ఉన్నారు. వీరంతా కలసి ఈకార్యక్రమం ద్వారా ప్రజాచైతన్యం కోసం వాకథాన్ మంగళవారం కెబిఆర్ పార్క్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ పల్మనాలజిస్టు డాక్టర్లు డా. విష్ణున్ రావు వీరపనేని, డా. సుధాకర్ కంది,డా. టిఎల్ఎన్ స్వామి,డా. దయానంద్ తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచవ్యాప్తంగా 18 లక్షల మరణాలతో 1.04 కోట్ల కొత్త కేసులు నమోదైనవి అని నివేదించిందని అన్నారు. అవగాహనను పెంచడానికి, ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని 1982 నుండి ప్రతి సంవత్సరం మార్చి 24న జరుపుకుంటున్నామని అన్నారు. తమ బాధ్యతగా నాపా ప్రతినిధులంతా కలసి ప్రజలను చైతన్యం చేసేందుకు ముందుకు వచ్చామని నాపా ప్రతినిధి డాక్టర్ వివేక వర్ధన్ వీరపనేని అన్నారు. ప్రజలు అప్రమత్తం కావలని, సకాలంలో వైద్యుల సలహాలు తీసుకుని, చికిత్సకు సిద్ధం కావాలని వీరంతా సూచించారు.


**LOST OF PASSPORT**

I, GORENTLA UMA SANKAR, S/o.G.Subba Rayudu, R/o:H.No.7-2-1795/C, Shanti Vihar Apartments, Czech Colony Street No.2, Sanath Nagar, Hyderabad - 500 018, Telangana, have Lost My **Original Passport Bearing No.A1086212,** Date of Expiry: 27-06-2006, Issued at Hyderabad, while travelling from Sanath nagar to Erragadda by Auto on **06-03-2026. If anyone found call: 88855 53065.**

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమేమనగా నా క్లయింటు ప్రసాద్ కొత్తకోట తండ్రి నారాయణ కొత్తకోట వారు ఎస్.ఆర్.ఓ. రంగారెడ్డి (ఆర్.ఓ) వద్ద నమోదైన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 271/1972, తేది: 14.03.1972తో ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ పోగొట్టుకున్నారు మరియు 'మీ-సేవ' ద్వారా మియాపూర్ పోలీస్ స్టేషన్ వద్ద ఒక ఫిర్యాదు దాఖలు చేసినారు. అందుకు సంబంధించిన అక్నాలెడ్జ్‌మెంట్ నెం. 15200603261507196907, తేది: 06.03.2026. సదరు డాక్యుమెంట్ జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్, చందానగర్ వద్ద సర్వే నెంలు. 364ఎ, 364బి, 365 లలో 500 చ।।గ।।ల విస్తీర్ణముతో గల ప్లాట్ నెం. 77లోని ఇంటి నెం. 6-38 (పిటిఐఎన్ నెం. 1129904000) నకు సంబంధించినది. సదరు ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 65, దక్షిణం: రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 76, పడమర: ప్లాట్ నెం. 78. ఒక వేళ ఎవరికైన సదరు పోగొట్టుకున్న ఒరిజినల్ సేల్‌డీడ్ దొరికినచో పైన తెలిపిన దరఖాస్తుదారు లేదా క్రింది సంతకముదారుకు అందజేయగలరు. ఇందుకు సంబంధించి పైన తెలిపిన ఆస్తిపై ఒక వేళ ఎవరైన వ్యక్తులు, బ్యాంకులు, ప్రభుత్వరంగ /ప్రైవేట్, ఏవైన ఆర్థిక సంస్థలు లేదా ప్రభుత్వ లేదా వాటి ఏజెన్సీలు మొ।।గు।। వారికి ఏవైన హక్కులు, రుణములు, తనఖాలు, ప్రయోజనములు, ధారణ, అమ్మకములు, ఒప్పందములు, కోర్టు కేసులు, వివాదములు మొ।।గు।। ఉన్నచో తనఖాదారుగా, కొనుగోలుదారు లేదా ఒప్పందపు హోల్డరు, లీజు హోల్డరు మొ।।గు।। వారిగా ఇందుకు సంబంధించిన అన్ని ఒరిజినల్ ప్రతములతో ఈ ప్రచురణ తేదీ నుండి 10 రోజులలోగా క్రింది సంతకముదారును సంప్రదించవచ్చును, విఫలమైనచో నా క్లయింట్ చట్టప్రకారం మరియు రిజిస్టర్ చేయించుకొనెదరు. నిర్ణీత గడువు తరువాత ఎటువంటి అభ్యంతరములు అనుమతించబడవు.

తేది: 24.03.2026
ప్రదేశం: కూకట్‌పల్లి, హైదరాబాద్

**ఆర్. వెంకటేశ్వర్ రావు**
న్యాయవాది
నెం. 5-3-29, రామాలయం దేవాలయం,
కూకట్‌పల్లి, హైదరాబాద్-500072.
సెల్: 8519985749, 9391093566.


# నేటి డిజిటల్ యుగంలోనూ.. వార్తల ప్రసారంలో ఆకాశవాణి పాత్ర సుస్థిరం

హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): వేగంగా మార్పు చెందుతున్న డిజిటల్ యుగంలోను ఆకాశవాణి వార్తలు తమకంటూ ఒక ప్రత్యేకతను సంతరించు కున్నాయని, ఆకాశవాణి డైరెక్టర్ జనరల్, శ్రీ రాజీవ్ కుమార్ జైన్ అన్నారు. సంప్రదాయ రేడియో వార్తా ప్రసారంతో పాటు సోషల్ మీడియాలోనూ ప్రత్యేకత చాటుకుంటుం దని చెప్పారు. ఆకాశవాణి హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులోని కవాడీ గూడ సిజిఓ టవర్స్ కాన్ఫరెన్స్ హాల్లో పార్ట్‌టైమ్ కరస్పాండెంట్స్, క్యాజువల్ న్యూస్ ఎడిటర్స్, న్యూస్ రీడర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆకాశవాణి హైదరాబాద్ రీజినల్ న్యూస్ యూనిట్ హెడ్, డిప్యూటీ డైరెక్టర్ ఓ÷ూ మహేష్ అతిథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ జైన్ మాట్లాడుతూ, ఆకాశవాణి తన కరస్పాండెంట్లకు ఎప్పటికప్పుడు శిక్షణ తరగతులు నిర్వహిస్తూ వారి వృత్తి మెళకువలను పెంపొంది స్తుందని అన్నారు. సోషల్ మీడియా ఒత్తిడితో వార్తలను తక్షణమే ప్రసారం చేయాల్సిన పరిస్థితి ఏర్పడినా, విశ్వసనీయతను పోగొట్టుకోకుండా, ఆ సవాలును అధిగమించాలని రాజీవ్ కుమార్ జైన్ కరస్పాండెంట్లకు సూచించారు. తాము సేకరించిన సమాచారాన్ని పరిశీలించి, నిర్ధారించుకోవాల్సిన బాధ్యత కరస్పాండెంట్లపై ఉందన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం వల్ల వార్తలకు నిర్వచనమే మారిపోయిందనీ పేర్కొన్నారు. గవర్నమెంట్ ఆర్గనైజేషన్‌గా ఆకాశవాణిలో ఖచ్చితత్వం, ధర్మనిష్ఠను పాటించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ మాట్లాడుతూ, వాట్సప్ యూనివర్సిటీ ద్వారా వ్యాప్తి చెందుతున్న ఫేక్ న్యూస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో ఖఐః లో ప్రారంభించిన ఫ్యాక్ట్ చెక్ విభాగం గురించి వివరించారు . ప్రభుత్వ కమ్యూనికేటర్లుగా విలేకరులు క్షేత్రస్థాయి అభివృద్ధి నివేదికలపై దృష్టి సారించాలని సూచించారు. ఆకాశవాణి హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, క్లస్టర్ హెడ్ హరిసింగ్ మాట్లాడుతూ, ఆకాశవాణి విశ్వసనీయతకు, సమగ్రతకు, సంపూర్ణతకు మారుపేరు అని చెప్పారు. కొత్త టెక్నాలజీని అంది పుచ్చుకుని విశ్వసనీయతను పోగొట్టుకోకుండా ఆకాశవాణి ప్రఖ్యాతిని అలాగే నిలబెట్టాలని కరస్పాండెంట్లకు సూచించారు. ఆకాశవాణి హైదరాబాద్ రీజినల్ న్యూస్ యూనిట్ హెడ్, డిప్యూటీ డైరెక్టర్ మహేష్ మాట్లాడుతూ.. 1957 ఫిబ్రవరి 7న ఆకాశవాణి లో వార్తా విభాగం ప్రారంభమైందని గుర్తు చేశారు. 1965లో ఉర్దూ శ్రోతలను దృష్టిలో ఉంచుకుని ఉర్దూ బులెటిన్ ప్రారంభించినట్లు ఆయన వివరించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా.. పలు అంశాలపై సీనియర్ జర్నలిస్టులు, ప్రముఖులు శిక్షణా తరగతులు నిర్వహించారు. 'మారుతున్న మీడియా వాతావరణంలో వార్తల సేకరణ, కంటెంట్ తయారీ' అనే అంశంపై ఆర్టీఐ మాజీ కమిషనర్, పీపుల్స్ పల్స్ డైరెక్టర్ ఆర్. దిలీప్ రెడ్డి అవగాహన కల్పించారు.


**Protium** | **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(గతంలో గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లి.)

రిజిస్టర్డ్ & కార్పోరేట్ కార్యాలయ చిరునామా: 7వ అంతస్తు, బ్లాక్ బి2, ఫేజ్-1, నిర్లోన్ నాలెడ్జ్ పార్క్, పహడి విలేజ్, ఆఫ్. వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరేగావ్(E), ముంబై- 400063, మహారాష్ట్ర.

**స్వాధీనతా ప్రకటన (U/S 13(4) & సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని నిబంధన 8(1)తో చదివిన అనుబంధం IV ప్రకారం)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 నాటి చట్టం నెం. 54) (SARFAESI చట్టం) కింద ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) ("ఇకపై "ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్"గా సూచించబడుతుంది) యొక్క అధీకృత అధికారి అయిన నేను, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో కలిపి చదవబడిన సెక్షన్ 13 (2) కింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించి, **రుణగ్రహీతలు 1. Q.S. సౌండ్స్ అండ్ Q.S. డిజిటల్స్, దాని ప్రొప్రైటర్ మొహమ్మద్ ఖదీర్ తండ్రి మొహమ్మద్ షర్ఫుద్దీన్ ద్వారా, అలాగే సహ-రుణగ్రహీతలు: 1. శ్రీ మొహమ్మద్ ఖదీర్ తండ్రి మొహమ్మద్ షర్ఫుద్దీన్, 2. సుల్తానా బేగం W/o మొహమ్మద్ ఖదీర్, వారి లోన్ ఖాతా నం. GS018EEL2010722** కు సంబంధించిన నోటీసు ప్రకారం, రూ. 17,92,567.34/- (**పదిహేడు లక్షల తొంభై రెండు వేల ఐదు వందల అరవై ఏడు రూపాయలు మరియు ముప్పై నాలుగు పైసలు మాత్రమే) మొత్తం, 24 అక్టోబర్ 2025 నాటికి మొత్తాన్ని** సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించవలసిందిగా **24 అక్టోబర్ 2025** న డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది.
రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఈ ద్వారా తెలియజేయబడుచున్నది ఏమనగా, గౌరవనీయులైన **చీఫ్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్, నాంపల్లి కోర్టు,** సంబంధిత చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం వారికి కల్పించబడిన అధికారాలను వినియోగించి, కేస్ నం. **CRL.M.P** నం. **3** ఆఫ్ **2026** ద్వారా **17.02.2026** తేదీన ఉత్తర్వులు జారీ చేసి, పేర్కొన్న స్థలంలోని సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనం చేసుకోవడానికి **కోర్టు కమిషనర్‌గా అడ్వొకేట్ ఎ. రాహుల్** గారిని నియమించారు. ఆ ఉత్తర్వులు **23.03.2026** తేదీన అమలు చేయబడి, అడ్వొకేట్ కమిషనర్ ఎ. రాహుల్ గారు అదే తేదీన దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను/తాకట్టు ఆస్తిపై భౌతిక స్వాధీనం పొందారు. అనంతరం, ఆ సెక్యూర్డ్ అసెట్స్/తాకట్టు ఆస్తి యొక్క భౌతిక స్వాధీనాన్ని ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి అప్పగించారు.
**ఇంకా, బకాయి ఉన్న మొత్తాన్ని వసూలు చేయడానికి ప్రోటియమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సదరు ఆస్తిని బహిరంగ వేలం ద్వారా విక్రయించే ప్రక్రియలో ఉన్నారు. ఏ కోర్టు/ట్రిబ్యునల్ కూడా ఎటువంటి స్టే/ఇంజక్షన్ ఉత్తర్వు జారీ చేయలేదని, ఆస్తికి స్పష్టమైన హక్కు ఉందని మరియు ఎటువంటి భారం లేకుండా ఉందని సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సదరు ఆస్తిపై ఆసక్తి ఉన్నవారు, ప్రోటియమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు వేలం ప్రారంభించినప్పుడు వార్తాపత్రికలో ప్రకటన ఇచ్చినప్పుడు ఆ వేలంలో పాల్గొనవచ్చు.**
ముఖ్యంగా రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు చేయవద్దని ఇందుమూలంగా హెచ్చరించడమైనది. ఆస్తితో చేసే ఏ లావాదేవీలకైనా, **24 అక్టోబర్, 2025** నాటికి రూ. **17,92,567.34/- (పదిహేడు లక్షల తొంభై రెండు వేల ఐదు వందల అరవై ఏడు రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే)** మొత్తం మరియు దానిపై అదనపు వడ్డీతో పాటు, అయిన ఖర్చులు, ఛార్జీలు, వ్యయాలు కూడా ప్రోటియమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విమోచించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకురావడమైనది.

**తనఖాపెట్టిన ఆస్తి యొక్క వివరాలు**

తెలంగాణ, హైదరాబాద్, హషమాబాద్, చంద్రాయణగుట్ట, ఇందిరా నగర్ వద్ద మున్సిపల్ నెం. 18-13-6/10/5 (పాత ఇంటి నెం. 18-13-6/10) విస్తీర్ణం 155.27 చదరపు గజాలు దానికి సమానమైన 129.82 చదరపు మీటర్లు మరియుకామన్ పాసేజ్ ఏరియా 13.66 చ.గజాలు మొత్తం విస్తీర్ణం 168.93. చ.గజాలు ఈ ఆస్తి వివరాలు ఈ ఆస్తి పూర్తి వివరాలు అనుబంధంగా ఉన్న ప్లాన్‌లో ఇవ్వబడిన నీలం రంగులో చూపించబడినది. మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఉత్తరం: 5 అడుగుల వెడల్పు గల ఉమ్మడి దారి; దక్షిణం: ఉప-మార్గం ; తూర్పు: మహమ్మద్ రహీముద్దీన్‌కు చెందిన 'షెడ్యూల్ B' ఆస్తి; పడమర: పొరుగువారి ఇంటి నెం. 18-13-6/10/A.

**స్వాధీనం తేదీ: 23 మార్చి, 2026**
**స్వాధీన ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ**

సం/- ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు
**అధీకృత అధికారి**

**GOOD NEWS TO FARMERS**

In pursuance to the Order No SO 2900(E) dated 24-10-2015 issued by Department of Agriculture and Co-Operation and Farmers Welfare Department, Government of India, we intend to manufacture and market following 100 % Water Soluble Mixture of Fertilizers (in Liquid/Granular Form) in all the Districts of Telangana State.

| S.No. | Brand Name | Type of Fertilizers | Nutrient Percent |
|---|---|---|---|
| 1 | Samrudhi | N:P:K | 19:19:19 |
| 2 | Samrudhi | N:P:K | 20:20:20 |
| 3 | Samrudhi | N:P:K | 13:40:13 |
| 4 | Samrudhi | N:P:K | 20:00:30 |
| 5 | Samrudhi | N:P:K | 15:5:10 |
| 6 | Samrudhi | N:P:K:Mg:B | 15:05:30:2:0.02 |
| 7 | Samrudhi | N:P:K | 24:24:16 |
| 8 | Samrudhi | N:P:K | 15:08:35 |
| 9 | Samrudhi | N:P:K:S | 16:00:09:19 |
| 10 | Samrudhi | N:P:K | 10:05:30 |
| 11 | Samrudhi | N:P:K | 28:28:00 |
| 12 | Samrudhi | N:P:K:S | 9:27:18:7.5 |
| 13 | Samrudhi | Calcium Nitrate 18.8% & 15.5 % | CN 18.5% & 15.5% |
| 14 | Samrudhi | Potassium Magnesium Sulphate (K2 O22%) | K2O22% |
| 15 | Samrudhi | Urea Phosphate 17:44:0 | 17:44:0 |
| 16 | Samrudhi | N:P:K (Potassium Nitrate) | 13:0:45 |
| 17 | Samrudhi | N:P:K (Mono Ammonium Phosphate) | 12:61:0 |
| 18 | Samrudhi | N:P:K (Mono Potassium Phosphate) | 0:52:34 |
| 18 | Samrudhi | N:P:K (N-Nitrogen, Phosphorus P2O5, Potassium K20) | 14:48:00 |
| 19 | Samrudhi | N:P:K (N-Nitrogen, Phosphorus P2O5, Potassium K20) | 00:09:46 |
| 20 | Samrudhi | N:P:K | 12:32:16 |
| 21 | Samrudhi | N:P:K+Fe 2.8% | 00:42:47 |
| 22 | Samrudhi | N:P:K | 00:48:48 |
| 23 | Samrudhi | N:P:K | 05:55:17 |
| 24 | Samrudhi | N:P:K | 00:46:56 |
| 25 | Samrudhi | N:P:K | 10:54:10 |
| 26 | Samrudhi | N:P:K:S | 15:00:10:19 |
| 27 | Samrudhi | N:P:K | 09:27:18 |
| 28 | Samrudhi | N:P:K | 00:60:20 |
| 29 | Samrudhi | N:P:K | 05:15:45 |
| 30 | Samrudhi | N:P:K | 00:43:56 |

These fertilizers will be helpful to the farmers for development of crops and increase in high yields. Manufactured & Marketed By :-

**M/s. SURYA AGRI BIOTECH**
Survey No: 35, Plot No: 3A/3, BLOCK-B, IDA Cherlapally Phase-I, Kapra Mandal, Medchal-Malkajgiri District, Hyderabad, Telangana-500051
Mail Id : suryaagribiotech999@gmail.com
Customer Care No: +91-9603722045, 8374335735

**ICICI Home Finance** | **కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా**

**బ్రాంచ్ ఆఫీస్:** సరయు ప్లాజా, షాప్ నం. 2-10-874/2/సి, 1వ అంతస్తు, వడ్డేపల్లి గ్రామం, సుబేదారి, బ్యాంక్ కాలనీ, హన్మకొండ, వరంగల్, తెలంగాణ-506001
**బ్రాంచ్ ఆఫీస్:** డి.నం: 16-11-20/6/6/1/1, 1వ అంతస్తు, టివి టవర్ ఎదురుగా, మలక్‌పేట్, మూసారాంబాగ్ మెట్రో స్టేషన్ దగ్గర, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500036.
**బ్రాంచ్ ఆఫీస్:** గ్రౌండ్ ఫ్లోర్, ఉషా కిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500003.

**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల అమ్మకపు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | మొహమ్మద్ ఖజారిపుద్దీన్ (రుణగ్రహీత) ఎండి రఫత్ ఉన్నీసా (సహ-రుణగ్రహీత) Loan No. LHWNL00001322460 & LHWNL00001512059 | ఇం.నం: 19-7-321/1/ఎ, సర్వే నం: 665, అశోక్ నగర్, గోదావరిఖని, జనగాం శివారు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, కరీంనగర్ జిల్లా, తెలంగాణ-505001 | రూ. 19,18, 678/- మార్చి 18, 2026 | రూ. 51,10 016/- / రూ. 5,11, 002/- | ఏప్రిల్ 20, 2026 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 | ఏప్రిల్ 27, 2026 మ॥ 02:00 నుండి మ॥ 03:00 | ఏప్రిల్ 24, 2026 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 2 | కోయలకొండ శ్రీకాంత్ (రుణగ్రహీత) కె ప్రియాంక (సహ-రుణగ్రహీత) Loan No. LHHDA00001514707 & LHHDA00001514787 | ఇం.నం. 18-7-455, డి 59, ప్లాట్ నం. 59, ధరంవీర్ నగర్, లలితాబాగ్ రోడ్, బ్లాక్ నం. హెచ్, వార్డ్ నం. 272, టిఎస్ నం. 26/1, కందికల్ గ్రామం, బండ్లగూడ మండలం, హైదరాబాద్, ఫలక్‌నూమ, హైదరాబాద్, తెలంగాణ-500053 | రూ. 9,94, 335/-, మార్చి 18, 2026 | రూ. 1,16,82, 000/- / రూ. 11,68, 200/- | ఏప్రిల్ 20, 2026 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 | ఏప్రిల్ 27, 2026 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 | ఏప్రిల్ 24, 2026 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 3. | నాగ మల్లేశ్వర రావు పునూరు (రుణగ్రహీత) నాగ జ్యోతి జలగం (సహ-రుణగ్రహీత) Loan No. LHNDH00001557108 & LHNDH00001557110 | ఫ్లాట్ నం. 501, 5వ అంతస్తు, పిఎస్ఎల్ఆర్ శ్రీనివాసం, ప్లాట్ నం. 66 & 67, ఎస్.నం. 119, 120/పార్ట్, 121/ఎ & 121/ఎఎ, జీడిమెట్ల గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం, జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ క్రింద, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500252 | రూ. 43,41, 346/- మార్చి 18, 2026 | రూ. 56,76, 300/- / రూ. 5,67, 630/- | ఏప్రిల్ 20, 2026 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 | ఏప్రిల్ 27, 2026 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 | ఏప్రిల్ 24, 2026 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ **(URL Link-https://BidDeal.in)** లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు ఏప్రిల్ 24, 2026 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో ఏప్రిల్ 24, 2026 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ ఇ ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో ఏప్రిల్ 24, 2026న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను తెలుపకుండానే ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

**తేదీ : మార్చి 25, 2026**
**ప్రదేశం : కరీంనగర్, హైదరాబాద్**

**అధీకృత అధికారి,**
**ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
CIN Number:- U65922MH1999PLC120106

# యుద్ధ వ్యతిరేక ర్యాలీని విజయవంతం చేయండి

## - ప్రజలకు ప్రొఫెసర్ కోదండరాం విజ్ఞప్తి







**హైదరాబాద్, మార్చి 24: సాక్ష్యం** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు కొనసాగిస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపివేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల జన సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, అమెరికా గుప్తాధిపత్య ధోరణి, చమురు వనరులపై ఆధిపత్యం సాధించాలనే లక్ష్యంతో జరుగుతున్న ఈ అమానుష యుద్ధాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సరైన విధానాన్ని అవలంబించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాల యుద్ధం కారణంగా భారతదేశంలో ప్రజలు ఇప్పటికే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్యాస్ కొరత సంకేతాలు కనిపిస్తున్నాయని తెలిపారు. పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడుతుందనే ఆందోళన ప్రజల్లో నెలకొన్నదని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న కోటి మంది భారతీయులు, అందులో 15 లక్షల మంది తెలంగాణ వాసులు తీవ్ర భయాందోళనల మధ్య జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో యుద్ధ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 29న ఉదయం 10:30 గంటలకు చార్మినార్ నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వరకు నిర్వహించనున్న శాంతి ర్యాలీకి ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దారా సత్యం, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు భద్రగామ ఆంజనేయులు, నాయకులు బట్టల రామచందర్, కొత్త రవి, దయాకర్, ముహమ్మద్ అబ్బల్, హనుమంత రెడ్డి, పుష్పలీల, సయ్యద్ అబ్రార్, రామకృష్ణ, సయ్యద్ ఇస్మాయిల్, నిరంజన్, జైపాల్ రెడ్డి, రసూల్ మహమ్మద్ పాషా, సురేష్, కన్నయ్య, రాజు, భూషణం, శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డీఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్‌కు ఉత్తమ ప్రతిభా పురస్కారం



**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ (మార్చి 24):** ప్రపంచ క్షయ వ్యాధి (టీబీ) దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చేతుల మీదుగా మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (ఐబీఎూ) డాక్టర్ రవి రాథోడ్ టిబి నియంత్రణ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు "బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు" అందజేయబడింది. ఈ సందర్భంగా డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ, టిబి నిర్మూ లనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలు వినియోగించుకోవాలని, లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టిబి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, నిరంతరంగా మందులు వాడటం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. జిల్లాలో టిబి కేసులను గుర్తించడం, సమయానికి చికిత్స అందించడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాల్లో వైద్య సిబ్బంది సమిష్టి కృషి ఫలితంగా ఈ పురస్కారం లభించిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ టిబి పై అపోహలను విడిచిపెట్టి ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# నేటి జర్నలిస్టుల "ఛలో హైదరాబాద్"కు సంపూర్ణ మద్దతు

- ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి
- పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి
- జర్నలిస్టుల పోరాటాలకు మా సంపూర్ణ మద్దతు
- జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ



**హైదరాబాద్, మార్చి 24: సాక్ష్యం** రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి బాధ్యతలు తీసుకుని రెండున్నరేళ్లయినా జర్నలిస్టుల సమస్యలు ఒక్కటీ తీర్చలేదని విమర్శించారు. జర్నలిస్టులు చేస్తున్న పోరాటాలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. రేపు బుధవారం జర్నలిస్టులు తలపెట్టిన "ఛలో హైదరాబాద్" కార్యక్రమానికి తమ పార్టీ సంఘీభావం తెలుపుతుందని మంగళ వారం కేఎస్ఆర్ గౌడ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదకొండేళ్ళు గడిచిపోయిందని, జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని, పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు జర్నలిస్టులు భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టులు పోషించిన పాత్ర చాలా కీలకం అని, జర్నలిస్టుల గురించి ఏ మాత్రం అవగాహన లేని వ్యక్తి మంత్రిగా ఉండటం తమ దౌర్భాగ్యమని జర్నలిస్టులు భావిస్తున్నారని కేఎస్ఆర్ గౌడ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 50 వేల మంది జర్నలిస్టులున్నారని, వీరిలో అత్యధిక శాతం కడు పేదరికంలో మగ్గుతున్నారని, వేతనాలు లేక అప్పులపాలై ఆర్థిక ఇబ్బందులతో కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారని, చాలా మంది అనారోగ్యంతో వైద్యం చేయించుకునే ఆర్థికస్థోమత లేక మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్లు ఇవ్వాలని, అలాగే అర్హులైన ప్రతి సీనియర్ జర్నలిస్టుకు నెలకు 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, చిన్న మధ్య తరహా పత్రికల బకాయిలు చెల్లించాలని కేఎస్ఆర్ గౌడ డిమాండ్ చేశారు.

# బాల్యం భవిష్యత్తు అంధకారం కావద్దు



**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ (మార్చి 24):** మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో బాల్య వివాహాలపై న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ వి రాజ్ కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు బాల్యవివాహాలు- నిషేధ చట్టలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల జరిగే దుష్ప్రభావాలను వివరించారు. భారత రాజ్యాంగం కల్పించిన ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు ప్రాథమిక హక్కుల లో భాగం అని తెలియజేశారు. కావున విద్యార్థినులందరూ అవకాశాలను బాల్యం బలి కావద్దు భవిష్యత్తు అంధకారం కావద్దువచ్చిన అవకాశాలనుపొందుపుచ్చుకోవాలన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రూపొందించినటువంటి పలు లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్రమ్మ, వైస్ ప్రిన్సిపల్ నాగవల్లి బోధన సిబ్బంది నాగవల్లి, ఉమ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపురంలో టీబీ డే అవగాహన కార్యక్రమం



**ఖానాపురం మార్చి24 (సాక్ష్యం న్యూస్) :** వరంగల్ జిల్లా ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో టీబీ డే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 24నప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం గా జరుపుకుంటారని వివరించారు. ఈ టీబీ డే సందర్భంగాప్రపంచంలోనే అత్యంత ప్రాణాంతకమైన అంటువ్యాధి అయిన క్షయ వ్యాధి వల్ల కలిగే వినాశకరమైన ఆరోగ్య మరియు ఆర్థిక ప్రభావం గురించి అవగాహన కల్పించడమే ఈరోజు ప్రత్యేకతఅని తెలిపారు. 1882 లోడాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధిని కలిగించే బ్యాక్టీరియాను కనుగొన్న జ్ఞాపకార్థం ప్రపంచవ్యాప్తంగా టీబీ దేజరుపు కుంటారన్నారు. 2026 సంవత్సరాన్ని మనం క్షయ వ్యాధిని అంతం చేయగలం ,దేశాల నాయకత్వంలో సమాజాల శక్తితో అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలను జరుపుకుంటారని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2030వరకు ప్రపంచ వ్యాప్తంగా టీబీ నిర్మూలన చేయాలనే సంకల్పంలో భాగంగా భారత ప్రభుత్వం ఇంకా ముందుగానే టీబీ ముక్త్ భారత్ కావాలని టీబీ ముక్త్ అభియాన్ అనే ప్రోగ్రాం పేరిట 2022లోనే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. క్షయ, మిత్ర వంటి పథకాల ద్వారా పోషకాహార మద్దతు, ఉచిత చికిత్స, కమ్యూనిటీ భాగస్వామ్యంతో రోగులకు సహాయం చేస్తుంది రెండు వారాలకు పైగా దగ్గు,రక్తంతో కూడిన దగ్గు, బరువు తగ్గడం రాత్రి చెమటలు కల్లె(స్పుటం) పట్టడం లక్షణాలు గా ఉంటాయని, పరీక్ష ద్వారా ఛాతీ ఎక్సరే ద్వారా నిర్ధారణ చేస్తారన్నారు. టీబీ అని నిర్ధారణ అయినట్లయితే ఆరు నెలల మందులు వాడటం ద్వారా మంచి పోషకాహారంతీసుకున్నట్లయితే టీబి నిపూర్తిగానివారించవచ్చునన్నారు. టీబి వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని సమయానికి చికిత్స చేసుకోవాలని వ్యాధి లక్షణాలు ఎవరికైనా ఉంటే వైద్య సిబ్బందిని సంప్రదించాలని వివరించారు. ఈకార్యక్రమంలో పల్లె డాక్టర్లు కల్పన, సునీత,ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస్ చారి నర్సింగ్ ఆఫీసర్స్ చిన్ని, హేమలత, సబిత హెల్త్ సూపర్వైజర్స్ దామోదర్ రెడ్డి, దేవిక ,హెల్త్ అసిస్టెంట్స్ గొడిశాల భాస్కర్, వినోద, విజయ, రజిత, సుజాత, రమ్య, మోక్ష మేరీవైద్యసిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## జాతీయ రహదారుల

# విస్తరణలో భూ సేకరణ త్వరగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా(సాక్ష్యం)మార్చి 24:** జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా చేపట్టిన భూసేకరణకు సంబంధించి దరఖాస్తుల పరిష్కారం పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు తో కలిసి సందర్శించి దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన 63, 163జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ఈనెల 30న హలోమాదిగ చలో హైదరాబాద్‌కు తరలిరండి

## - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బోడ ఎల్లయ్య



**గూడూరు మార్చి 24 (సాక్ష్యం న్యూస్ ) :** ఈనెల30న హలోమాదిగ చలో హైదరాబాద్ నిరాహార దీక్షకు ప్రతి దళితుడు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బోడ ఎల్లయ్య పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ జిల్లాఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య మాదిగ హాజరై మార్చి 30 న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద జరుగు నిరాహారదీక్షకుతరలిరావాలని పిలుపునిస్తూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బోడ ఎల్లయ్య మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దళితరత్న కేదాసి మోహన్ ఆదేశాల మేరకు ఎస్ సీ సంక్షేమ పథకాల సాధనకై మాదిగ దండోరా హైదరాబాద్ లోని ఇంద్ర పార్క్ కు తరలిరావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను, సంక్షేమ పథకాలు అమలు చేసి మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి వాటిని నెరవేర్చాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం రూ12లక్షల ఆర్థిక సాయం తక్షణమే అందించాలి. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమికేటాయించాలి జీవో నెంబర్ 58.59 ప్రకారం పట్టాలు ఇచ్చి అమ్ముకునే హక్కు కల్పించాలి .విద్య రిజర్వేషన్ కార్పొరేట్ విద్య సంస్థలో 25శాతం ఉచిత విద్యను కచ్చితంగా అమలు చేయాలి. ఎస్ సీ కార్పొరేషన్ నిధులు కార్పొరేషన్ శాఖకు 15 వేల కోట్ల రూపాయలు కేటాయించి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి. కార్మికుల గుర్తింపు కార్డు కార్మికులకు 4వ తరగతి ఉద్యోగుల గుర్తించి 20వేల కనీస వేతనం ఇవ్వాలి. లీడ్ క్యాప్ పునరుద్ధాన. తోలు పరిశ్రమ కు 10.000 కోట్ల రూపాయలు కేటాయించాలి చైర్మన్ ని నియమించి తోలు పరిశ్రమకు ఏర్పాటు చేసి మాదిగ యువతకు ఉపాధి కల్పించాలి. ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్న ఆర్థిక సాయం రూ 5 లక్షల తో పాటు ఎస్సీలుగా గుర్తించి ఇసుక స్టీల్ సిమెంట్ ఉచితంగా ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బోడ ఎల్లయ్య మాదిగ పోలేపాక యాకయ్య జేరుపోతుల సాంబయ్య హెచ్ శ్రీనివాస్ జన్ను నరసయ్య బోడ సూరయ్య నమిలి సాంబయ్య చప్పట్ల రామ్ బోడ రవి వర్మ ఎల్లంకి వెంకన్న ఎల్లంకి మల్లయ్య బోడ సాయిరాం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి



**వరంగల్ 24 మార్చి (సాక్ష్యం)** ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను వరంగల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తులు సూచించారు. వరంగల్, హనుమకొండతో పాటు నర్సంపేట, పర్కాల కోర్టుల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, కుటుంబ, మోటార్ వాహనాలు, బ్యాంకు, చిట్ ఫండ్, ఎలక్ట్రిసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించుకునే మంచి అవకాశమని తెలిపారు. ఇప్పటికే ఎంపిక చేసిన కేసులకు నోటీసులు జారీ చేసి, రాజీ ద్వారా పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. న్యాయవాదులు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్ సంస్థలు సహకరించాలని కోరుతూ, కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ కేసులను త్వరగా ముగించుకోవాలని సూచించారు.

# ప్రాణాల అంచున నిలిచిన తల్లి, శిశువు

## యశోద మలక్పేట్ వైద్యుల సమయోచిత చికిత్సతో ఇరువురి ప్రాణాలూ సురక్షితం




**ఖమ్మం, మార్చి 24: సాక్ష్యం** ప్రాణాలకు ముప్పుగా మారే అత్యంత క్లిష్ట గర్భధారణను విజయవంతంగా నిర్వహించి, ముందుగానే జన్మించిన శిశువును సైతం సురక్షితంగా కాపాడిన ఘటన వైద్య రంగంలో విశేషంగా నిలిచింది. అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న గర్భిణి, అలాగే పుట్టిన వెంటనే శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొన్న ప్రీటర్మ్ శిశువును యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ,మలక్పేట్ వైద్యులు తమ నైపుణ్యం, అత్యాధునిక సాంకేతికతతో కాపాడారు. 32 ఏళ్ల గర్భిణికి బైకోర్నుయేట్ యూటరస్, షార్ట్ సర్విక్స్, మధుమేహం, థైరాయిడ్, రక్తహీనత వంటి అనేక క్లిష్ట సమస్యలు ఉండటంతో పాటు గతంలో గర్భధారణలో ఇబ్బందులు ఎదురైన చరిత్ర ఉండటంతో ఈ కేసు వైద్యులకు సవాలుగా మారింది. గర్భస్రావం లేదా ముందస్తు ప్రసవం జరిగే ప్రమాదం ఉన్న నేపథ్యంలో, డా. జ్యోత్స్న ఆధ్వర్యంలోని వైద్య బృందం సమయానికి స్పందించి అత్యాధునిక లాపరోస్కోపిక్ అబ్డామినల్ సర్క్లాజ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. అలాగే బ్లాడర్ డిసెక్షన్, సిస్టోస్కోపీ, యూరెటరోస్కోపీ వంటి ప్రక్రియలను కూడా సమర్థవంతంగా పూర్తి చేశారు. రోగిలో ఉన్న రక్తహీనతను తగ్గించేందుకు రక్తం ఎక్కించడంతో పాటు, నిరంతర ఫీటల్ మానిటరింగ్ ద్వారా గర్భస్థ శిశువు ఆరోగ్యాన్ని కాపాడారు. తరువాత 34 వారాల్లో గర్భిణికి ఫీటల్ డిస్ట్రెస్ ఏర్పడటంతో అత్యవసర సిజేరియన్ ద్వారా శిశువును ప్రసవించారు. 2.13 కిలోల బరువుతో జన్మించిన శిశువుకు పుట్టిన వెంటనే శ్వాస సమస్యలు తలెత్తడంతో చీ×జఖలో చేర్పించి ప్రత్యేక చికిత్స అందించారు. డా. సత్యప్రియ సాహూ పర్యవేక్షణలో శిశువుకు బూూూ ద్వారా శ్వాస సహాయం, జాండీస్‌కు ఫోటోథెరపీ, హైపోకాల్సీమియాకు మందులు అందించడంతో శిశువు ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. కేవలం 38 గంటల్లోనే శ్వాస సమస్య తగ్గిపోవడం, క్రమంగా తల్లిపాలను స్వీకరించడం ప్రారంభించడం, ఎటువంటి ఇన్ఫెక్షన్ లక్షణాలు కనిపించకపోవడం వైద్యులను ఆనందానికి గురి చేసింది. చికిత్స అనంతరం తల్లి, శిశువు ఇద్దరినీ స్థిర ఆరోగ్య పరిస్థితిలో డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా డా. జ్యోత్స్న మాట్లాడుతూ, "ఇలాంటి క్లిష్ట గర్భధారణలను సమయానికి గుర్తించి సరైన శస్త్రచికిత్స చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు" అన్నారు. డా. సత్యప్రియ సాహూ మాట్లాడుతూ, "ప్రీటర్మ్ శిశువులకు తక్షణమే సరైన చికిత్స అందిస్తే ప్రమాదాలను అధిగమించవచ్చు" అని తెలిపారు. యశోదా ఆసుపత్రి యాజమాన్యం తెలిపిన ప్రకారం, అత్యాధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం, సమన్వయంతో కూడిన చికిత్స విధానాల వల్ల ఇలాంటి క్లిష్ట కేసులను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నామని మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.

# కోవిడ్ తరహా సంక్షోభం రానుందా!!?

మొదటిపేజీ తరువాయి..


రాజ్యసభలో ఆయన ప్రసంగించారు. ఇరాన్ సంక్షోభం వల్ల ప్రపంచవ్యాప్తంగా దీర్ఘకాలిక ప్రభావం పడే అవకాశాలు ఉన్నట్లు లోక్‌సభలో మోదీ అన్నారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ధీటుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కోవిడ్‌ను ఎదుర్కొన్న రీతిలో రాబోయే రోజులకు సన్నద్ధంగా ఉండాలన్నారు. ఇవాళ రాజ్యసభలో కూడా మోదీ ఈ అంశాలనే ప్రస్తావించారు. అన్ని వనరుల నుంచి గ్యాస్‌ను, క్రూడ్ ఆయిల్‌ను సమీకరించే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల తీవ్ర ఎనర్జీ సంక్షోభం ఏర్పడిందని, ఆ సంక్షోభాన్ని తట్టుకునే రీతిలో ప్రయత్నాలు జరుగుతున్నట్లు వెల్లడించారు. చర్చలు, దౌత్యం ద్వారా శాంతిని నెలకొల్పాలని భావిస్తున్నామన్నారు. యుద్ధ ఉద్రిక్తతలు తగ్గాలని, హోర్ముజ్ జలసంధిని ఓపెన్ చేయాలని ఆయన కోరారు. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఒకవేళ పశ్చిమాసియా పరిస్థితులు సుదీర్ఘ కాలం కొనసాగితే అప్పుడు పరిస్థితులు భయానకంగా ఉంటాయన్నారు. భారత్ వద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నుల రిజర్వ్ ఇంధనం ఉన్నట్లు చెప్పారు. రాబోయే రోజుల ఆ సంఖ్యను 65 లక్షల మెట్రిక్ టన్నులకు చేర్చనున్నట్లు తెలిపారు. ఇంధన నౌకల తయారీ ప్రాజెక్టు కోసం సుమారు 70 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారంనాడు ఫోన్ చేశారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న పరిస్థితులు, హోర్ముజ్ జలసంధి తెరిపించాల్సిన అవసరంపై ఇరువురు నేతలు చర్చించారు. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వెల్లడించారు. 'అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడే ప్రధాని మోదీతో మాట్లాడారు. హోర్ముజ్ జలసంధిని తెరిపించాల్సిన అవసరంతో పాటు పశ్చిమాసియాలో పరిస్థితిపై ఉభయులూ చర్చించారు' అని సెర్గియో గోర్ ఆ ప్రకటనలో తెలిపారు. రాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై ఐదు రోజులపాటు దాడులు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ సోమవారంనాడు సంచలన ప్రకటన చేశారు. రెండ్రోజులుగా ఇరాన్‌తో జరుపుతున్న చర్చలు ఫలప్రదంగా సాగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అయితే అమెరికాతో చర్చలను ఇరాన్ కొట్టివేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోనులో సంభాషించినట్టు ప్రధానమంత్రి మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమాసియాలో పరిస్థితులపై తమ మధ్య ఉపయోగకరమైన చర్చ జరిగిందన్నారు. వీలైనంత త్వరలో ఉద్రికతలు తొలగేందుకు, శాంతి పునరుద్ధరణకు భారత్ మద్దతు ఉంటుందని తాను స్పష్టం చేసినట్టు పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధి తెరవడం, రక్షణ కల్పించడం, అందరికీ అందుబాటులోకి తేవడం యావత్ ప్రపంచానికి అవసరమని పేర్కొన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌కు బెదిరింపు మెయిల్

**మోడీ, అమిత్ షా,జైశంకర్‌లను కూడా లేపేస్తామని హెచ్చరిక**
**ఢిల్లీ మెట్రో, అసెంబ్లీలకు బాంబు బెదిరింపులు**

న్యూఢిల్లీ,మార్చి24(సాక్ష్యం): దేశంలోని ప్రముఖులను హతమారుస్తామంటూ ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు ఒక బెదిరింపు ఈ మెయిల్ వచ్చింది. దీంతో ఈ అంశంపై భద్రతా సిబ్బంది, అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు చేపట్టారు. మంగళవారం తనకు బెదిరింపు మెయిల్ వచ్చిందని స్పీకర్ విజేందర్ గుప్తా అధికారులకు తెలిపారు. దేశంలోని ప్రముఖులను హతమారుస్తామని పేర్కొంటూ ఆ మెయిల్ వచ్చింది. అందులో ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సందు వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. అలాగే ఢిల్లీ అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్‌లకు కూడా బాంబు బెదిరింపు వచ్చింది. దీనిపై సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది, అధికారులు వెంటనే అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్లలో బాంబ్ స్క్వాడ్‌తో, డిస్పోజబుల్ టీమ్స్‌తో తనిఖీలు చేపట్టారు. అసెంబ్లీ ప్రాంగణం, మెట్రో స్టేషన్ పరిసరాల్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ప్రాంతం మొత్తం హై అలర్ట్ కొనసాగిస్తున్నారు. అయితే, ఇలాంటి బెదిరింపులు రావడం సహజమే అని, అలాగని వాటిని తేలిగ్గా తీసుకోలేమని, అందుకే భద్రతను కట్టుదిట్టం చేశామని ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్ అన్నారు. ఈ బెదిరింపులపై తామేమీ భయపడటం లేదని, అసెంబ్లీ సమావేశాలు యథావిధిగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. పరిస్థితి అదుపులోనే ఉందని, భద్రత విషయంలో ఎలాంటి ఆందోళనా అవసరం లేదని బీజేపీ ఎమ్మెల్యేలు అన్నారు. ఇక ఢిల్లీ అసెంబ్లీలో బ్జడెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా సీఎం రేఖా గుప్తా కూడా అసెంబ్లీకి చేరుకున్నారు. బెదిరింపు ఈ మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు అధికారులు ఆరాతీస్తున్నారు.




# కొనసాగలేను

మొదటిపేజీ తరువాయి..

ఫిరాయింపుల్లో మనకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదర్శం కాదు కదా? అంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన చరకలంటించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలు ఏమిటి? మనం చేస్తున్నదేమిటంటూ రాష్ట్రంలోని పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా నిలదీశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ వంటి నేతలు ఇచ్చిన హామీ అమలు కాకపోతే పార్టీ ఎందుకంటూ



జీవన్ రెడ్డి ఈ సందర్భంగా కొంత అసహనం వ్యక్తం చేశారు. అధిష్ఠానం తనను బుజ్జగించలేదని చెప్పారు. తాను పార్టీ వీడి వెళ్తున్నానని తెలిసి.. అలా వచ్చి వెళ్లారంటూ కాంగ్రెస్ ప్రతినిధుల రాకపై జీవన్ రెడ్డి స్పందించారు.కాంగ్రెస్ పార్టీని వీడొద్దని మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని కోరామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్‌రెడ్డితో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సాకేవత్‌తో కలిసి ఆయన సమావేశమయ్యారు. సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర, 43 ఏళ్ల అనుభవం ఉన్న నాయకుడు జీవన్‌రెడ్డి. ఆయన మాకు తండ్రిలాంటివారు. రాజకీయాల్లో ఆయన సీనియర్ నేత.

జీవన్‌రెడ్డిని కొన్ని ఇబ్బందులకు గురయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆయన్ను వదలుకోదలచుకోలేదు. పార్టీ వీడే అంశంలో పునరాలోచన చేయాలని కోరాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డితో పీసీసీ అధ్యక్షులు మహేష్ భేటీ ముగిసింది. పార్టీలో కొనసాగండి, పార్టీని వీడకండి. భవిష్యత్తుపై చర్చిద్దామని పీసీసీ చర్చలు జరిపారు. ఏఐసీసీ నాయకులు సైతం పార్టీలోనే కొనసాగాలని జీవన్ రెడ్డిని కోరారు. భేటీ అనంతరం మహేష్‌గౌడ్ మాట్లాడారు. 'జీవన్ రెడ్డి మా తండ్రి సమానులు. 43 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఆయనది. రాష్ట్రంలో అంతకన్నా సీనియర్ నాయకులు లేరు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొంత ఇబ్బంది పడ్డారు. ఈ వయసులోనూ ఇబ్బంది పడ్డారు. కొన్ని సార్లు రాజకీయంలో అనుకోని నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. జీవన్‌రెడ్డి ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి నా సూచనల మేరకు మంత్రి శ్రీధర్ బాబు వచ్చారు. నేను కూడా ఈ రోజుల కలిశాను. కాంగ్రెస్‌తో అనుబంధాన్ని తెంచొద్దని, మమ్మల్ని వీడొద్దని వారికి విన్నవించడం జరిగింది. కార్యకర్తల ఒత్తిడి తదితర కారణాల వల్ల వారు ఈ నిర్ణయం తీసుకుంది. వారు పార్టీలోనే ఉండాలని ఏఐసీసీ పట్టుబడుతోంది. నాకు జీవన్‌రెడ్డితో 1986 నుంచి పరిచయం. అప్పటి నుంచి మాకు రాజకీయంగా సలహాలు ఇచ్చారని తెలిపారు. జీవన్ రెడ్డి రాజీనామా చేయరు అనే ఆశతో ఇక్కడి నుంచి వెళ్తున్నామని మహేష్‌కుమార్ గౌడ్ చెప్పారు.అయితే వారు ఎలాంటి హామీ ఇవ్వలేక పోయారు. దీంతో ఆయనకు సూచనలు చేసి వెనుదిరిగారు. పార్టీ మారడామా లేదా అన్నది కూడా తన చేతిలో లేదని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి వ్యాఖయానించారు. ఇప్పటికే శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌లు ఓమారు జీవన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఇక ఈ భేటీ అనంతరం ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఈ చర్చలు ఫలించలేదు. జీవన్‌రెడ్డి ఇంటిపై ఉన్న కాంగ్రెస్ ఫ్లెక్సీని అభిమానులు తొలగించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది పరిష్కారం లేని సమస్యగా మారింది.. సమస్యకు పరిష్కారం నా దగ్గర లేదు.. వారి దగ్గర కూడా లేదు. రేపు 10 గంటలకు కార్యకర్తలు అందరు భేటీ అవ్వండి. గార్డెన్‌కి రండి.. రేపు భవిష్యత్తు, పయనం ఎలా ఉంటుందో తెలియదు.. కాంగ్రెస్ పార్టీలో ఉండి స్వపక్షంతో యుద్ధం నేను చేయలేను. నేను నా నిర్ణయం రేపు ప్రకటించబోతున్న.. నా నిర్ణయం దైవ నిర్ణయంగా భావిస్తున్నా.' అని జీవన్‌రెడ్డి తెలిపారు. ఇక కాంగ్రెస్‌కు రేపు జీవన్‌రెడ్డి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.

# ఈవీ వాహనాలపై 20శాతం డిస్కౌంట్

మొదటిపేజీ తరువాయి..

ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరు ఢిల్లీ లాగ హైదరాబాద్ కాలుష్యం కావద్దని ఉద్దేశ్యంతో ఈవీ పాలసీ తీసుకొచ్చిందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఈవి పాలసీ తీసుకొచ్చింది..ఈవీ పాలసీ తో జీరో రోడ్ టాక్స్ ,జీరో రిజిస్ట్రేషన్ టాక్స్ మినహాయింపు ఉంటుంది.. దాని ద్వారా దాదాపు వెయ్యి కోట్లు ప్రభుత్వం నష్టపోయిన ఈవీ పాలసీ నీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది..ఈవి పాలసీ వచ్చిన తర్వాత ఎలక్ట్రిక్ వాహనాల




వినియోగం భారీగా పెరిగింది.. అందువల్ల ఇటీవల రవాణా శాఖ సమీక్షా సమావేశం లో ప్రభుత్వం ఉద్యోగులకు ప్రోత్సాహం ఇవ్వాలని తయారీ దారులను కోరడం జరిగింది

.ప్రభుత్వ సంస్థలకు , హైర్ లేదా డిపా÷-టం÷-మెంట్ లు కొనుగోలు చేస్తే ఈవీ వాహనాలు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు..ఈవి వాహనాలకు అన్ని ప్రాంతాల్లో ఈవి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది..కంపెనీ దారులు ప్రభుత్వ ఉద్యోగులకు 10-20 శాతం వారు డిస్కౌంట్ ఇస్తారు.. మహేంద్ర ఎలెక్ట్రిక్స్, ఆథర్ ఎనర్జీ, గ్రావిటన్ మోటార్స్,ఓలా తో పాలు పలు కంపెనీలు ముందుకు వస్తున్నాయి..క్యూర్ ఏరియా లో ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి.. క్యూర్ ఏరియా లో డీజిల్ ఆటో లు కూడా రిట్రైరోఫిట్ గా మార్చి నడపాలని నిర్ణయం తీసుకుంది.. రెడ్కో ద్వారా కూడా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.. ఆర్థిక మంత్రికి శాసన మండలి లో చెప్పడం జరిగింది.. ప్రజా ప్రతినిధులు ఈవి వాహనాలకు లోన్ తీసుకునేలా చెప్పడం జరిగింది.. ముందుగా ఉద్యోగులకు ప్రథమ పౌరుడు సిఎస్ ,ఉద్యోగ సంఘాల నాయకులు ఈవీ వాహనాన్ని బుక్ చేసుకుంటున్నారని మంత్రి తెలిపారు.15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాపేజీ కి పంపిస్తున్నాం.. రవాణా శాఖ లో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం.. తెలంగాణ లో నిన్న వాహన్ పోర్టల్ లోకి చేరాం.. వాహనాన్ని కొనుగోలు చేసినప్పుడు షో రూమ్ లోనే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరాలంటే ఉద్యోగులే వారధిగా ఉంటారని అన్నారు.

# పీజీ వైద్యసీట్ల కౌన్సిలింగ్ పొడిగింపు అసాధ్యం

మొదటిపేజీ తరువాయి..

కౌన్సెలింగ్ గడువును పొడిగించాలని దాఖలైన పిటిషన్లను జస్టిస్ పీఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. నేషనల్ మెడికల్ కమిషన్ వాదనలతో ఏకీభవిస్తూ కోర్టు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఏడు రౌండ్ల కౌన్సెలింగ్ నిర్వహించామని, ఇంతకంటే ఎక్కువ రౌండ్లు నిర్వహించడం సాధ్యం కాదని న్యాయస్థానం తేల్చిచెప్పింది. కౌన్సెలింగ్ పక్రియను నిరంతరాయంగా కొనసాగిస్తే విద్యా క్యాలెండర్ దెబ్బతింటుందని, ఇది వైద్య విద్య నాణ్యతపై ప్రభావం చూపుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రతి సంవత్సరం కొన్ని సీట్లు మిగిలిపోవడం సహజమేనని, ముఖ్యంగా ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో అధిక ఫీజుల కారణంగా సీట్లు మిగిలిపోతాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ కేసులో ఎన్ఎంసీ తన నివేదికను సమర్పిస్తూ కౌన్సెలింగ్ పొడిగింపును తీవ్రంగా వ్యతిరేకించింది. మిగిలిపోయిన సీట్లలో అత్యధికం ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు చెందినవేనని, ప్రభుత్వ సీట్లు దాదాపు భర్తీ అయ్యాయని వివరించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం, నిర్దేశిరచిన తేదీ దాటిన తర్వాత అడ్మిషన్లు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో సీటు వస్తుందని ఆశపడిన వందలాది మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరానికి అవకాశం కోల్పోయారు.

## ప్రజల దృష్టి మరల్చేందుకే ఫార్ములా ఈ-కార్ రేస్ కేసు

**ఫార్ములా రేస్‌లో న్యాయస్థానంలో పోరాడుతాం**
**అందాల పోటీలతో సాధించిందేమిటో చెప్పాలి: కేటీఆర్**

హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): ప్రజల దృష్టి మరల్చేందుకే ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేశారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఎవరికి అనుచిత లబ్ధి చేకూర్చామని ఆరోపిస్తున్నారో.. వారి పేరే లేదని చెప్పారు. ఈ కేసులో న్యాయపోరాటం చేస్తామని.. న్యాయస్థానాలపై సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. రూ.200 కోట్లతో నిర్వహించిన మిస్‌వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి ఎన్ని పెట్టుబడులు వచ్చాయి? అని ప్రశ్నించారు. ఎన్ని చేసినా ఆరు గ్యారంటీలు అమలు చేసేవరకు పోరాడతామన్నారు. 'ఈ కేసులో ఏమీ లేదని ఛార్జిషీట్‌లో ప్రభుత్వం మళ్లీ అంగీకరించింది. మేం కట్టింది రూ.45 కోట్లయితే.. రూ.500 కోట్లు, రూ.600 కోట్లు అని చెబుతున్నారు. విధానపరమైన లోపం ఉన్నట్లుందని ఛార్జిషీట్ ద్వారా తెలుస్తోంది. తప్పు జరిగితే.. బ్యాంకు ఖాతాలోని డబ్బును ఎందుకు రికవరీ చేయలేదు? ఈ కేసులో ఏమీ లేదని నేను మొదట్నుంచీ చెబుతున్న విషయాన్ని ప్రభుత్వం ధ్రువీకరించింది. ఎలక్ట్రిక్ వాహనాల విషయంలో హైదరాబాద్‌ను ప్రపంచపటంలో పెట్టేందుకు చేసిన ప్రయత్నమే ఫార్ములా ఈ-కార్ రేస్' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులు, ఉ



రుములతో వర్షం పడింది. పలు చోట్ల రహదారులపై భారీగా వరద చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి వంతెనపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మణికొండలో వడగళ్ల వాన కురిసింది. యూసుఫ్‌గూడ, శ్రీకృష్ణనగర్‌లో రహదారులను వాన నీరు ముంచెత్తింది. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లిబర్టీ, హిమాయత్ నగర్, లక్డీకాపుల్, కుత్బుల్లాపూర్ తదితర ప్రాంతాల్లో రహదారులపై వాన నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# జిహెచ్ఎంసి అభివృద్ధికి ప్రణాళికలు

**అసెంబ్లీలో సమాధానం ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): బిఆర్ఎస్ ప్రభుత్వం మొదలు పెట్టిన పనులకు తాము నిధులు మంజూరు చేశామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మున్సిపల్ శాఖ అభివృద్ధికి సంబంధించి.. సిఎం రేవత్ రెడ్డి ఓ ప్రణాళికను తీసుకున్నారని అన్నారు. అసెంబ్లీలోలో సభ్యులు అడిగిన ప్రశ్నల సందర్భంగా శ్రీధర్ బాబు మున్సిపల్ శాఖ అభివృద్ధికి సంబందించిన విషయంపై మాట్లాడారు. జిహెచ్ఎంసి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు నిధులు మంజూరు చేశామని, రూ. 122 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఎమ్మెల్యేలు చెప్పారని తెలియజేశారు. 2016 లో ఎస్ఆర్ డిపిని తీసుకువచ్చారని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

జవహర్ నగర్ ప్రాంతం తన గుండెకాయ అని మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. హైదరాబాద్ చెత్త అంత అక్కడే వేస్తున్నారని అన్నారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై ఆయన ప్రస్తావించారు. ఇన్ చార్జి మంత్రి శ్రీధర్ బాబు అంటే తనకు చాలా అభిమానం అని తెలియజేశారు. చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హయాంలో ఏర్పాటు చేశారని, మేడ్చల్ నియోజకవర్గాన్ని అతలాకుతలం చేశారని విమర్శించారు. జవహర్ నగర్ చెత్తతో రెండున్నర లక్షల మంది అవస్థలు పడుతున్నారని, వాసన భరించలేకపోతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా ఎందుకు గెలిచానా అని అనిపిస్తుందని, తనపై కుట్ర పన్నుతున్నారని మల్లారెడ్డి ధ్వజమెత్తారు. మేడ్చల్ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని అన్నారు. మేడ్చల్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీ పరిధిలోకి తీసుకొచ్చారు. కానీ, కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ మోరీలు, కరెంటు స్తంభాలు లేవు. జవహర్‌నగర్‌లో చెత్త కొండ పేరుకుపోతోంది. వాతావరణ కాలుష్యంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శ్రీధరన్నా మీకు దండం పెడతా. మాపై పగపట్టకండి. దయచేసి మేడ్చల్ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించండి' అని మల్లారెడ్డి కోరారు. అలాగే గత పదేళ్లుగా రోడ్లు, డ్రైనేజీలు లేవని వ్యాఖ్యానించారు. దీనిపై శ్రీధర్ బాబు స్పందించారు. నిజాలు చెప్పినందుకు మల్లారెడ్డిని అభినందించారు. గత పదేళ్లగా అభివృద్ధి జరగలేదని తాము అంటున్నామని అన్నారు. ఇదిలావుంటే రేవంత్ రెడ్డిని సీఎంని చేసింది తానేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. రెడ్డి సామాజిక వర్గంలో రేవంత్ తప్ప మరెవరూ పవర్‌ఫుల్ నాయకుడు లేరని రెడ్డి సంఘం సమావేశంలో తానే చెప్పానని గుర్తుచేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ చేశారు. ఎవరు అవునన్నా, కాదన్నా తాను, రేవంత్ అన్నదమ్ములమేనని చెప్పారు.

## అనంతపురం వాసులకు ఊరట

### ఆర్డీటీకి కేంద్ర హోంశాఖ అనుమతి

అనంతపురం,మార్చి24: అనంతపురం జిల్లా వాసులకు కేంద్రం శుభవార్త చెప్పింది. విదేశీ నిధులు పొందేందుకు రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)కు కేంద్ర హోంశాఖ అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులకు సమాచారం ఇచ్చింది. ఆర్డీటీ సంస్థ అనంతపురం జిల్లాతో పాటు పలు ప్రాంతాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతోంది. దీనికి విదేశాలనుంచి వచ్చే నిధుల వినియోగానికి సంబంధించిన అనుమతులను ఎఫ్‌సీఆర్ఏ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) కింద నిలిపివేస్తూ ఏడాది క్రితం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. దీంతో ఆ సంస్థ ఎఫ్‌సీ (ఫారిన్ కాంట్రిబ్యూషన్) ఖాతాల్లో ఉన్న నిధులను వినియోగించడానికి ఆటంకం ఏర్పడింది. ఫలితంగా ఈ సంస్థ చేపడుతున్న విద్య, వైద్యం, స్వయం ఉపాధి కార్యక్రమాల అమలుకు అంతరాయం కలిగింది. ఈ సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంది. సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎంపీలు దీన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. సీఎం చంద్రబాబు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ క్రమంలో ఎఫ్‌సీఆర్‌ఏను కేంద్రం రెన్యువల్ చేసింది. పేదల కోసం దశాబ్దాలుగా అద్భుత సేవలు అందిస్తున్న ఆర్డీటీకి విదేశీ నిధుల అంశంలో ఉన్న సమస్య పరిష్కరించిన ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షాకు ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోని వేలాది గ్రామాల్లో వివిధ రకాల సేవలను ఆర్డీటీ అందిస్తోందని చెప్పారు. ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ కింద స్వచ్ఛంద సంస్థలకు విదేశాల నుంచి వస్తున్న నిధులను నిలిపివేస్తూ గతంలో తీసుకున్న నిర్ణయంతో సంస్థ సేవలకు అంతరాయం కలిగిందన్నారు. సంస్థ అందిస్తున్న సేవలను వివరించి, ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర హోం మంత్రికి విజ్ఞప్తి చేయగా.. ఆయన చూపిన ప్రత్యేక చొరవతో నేడు అడ్డంకులు తొలగిపోయాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ విన్నపాలను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి.. ఈ ట్రస్ట్ ద్వారా లబ్ధి పొందుతున్న లక్షలాది మంది పేద ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సీఎం పేర్కొన్నారు. ఆర్డీటీ నిర్వాహకులు మాంచో ఫెర్రర్‌కు ఆయన అభినందనలు చెప్పారు.

## బిల్లుల చెల్లింపును హైకోర్టులో తేల్చుకోండి

### పెద్దిరెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ,మార్చి24: వైసీపీ నేత పెద్దిరెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో తన కంపెనీకి పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని కోరుతూ ఆయన సతీమణి పేరిట దాఖలు చేసిన పిటిషన్‌ను, ఏపీ హైకోర్టులోనే పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. గత ప్రభుత్వ కాలంలో పి.ఎల్.ఆర్ కంపెనీ ద్వారా చేపట్టిన రోడ్డు పనులకు సంబంధించి బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, ఈ బిల్లులను వెంటనే చెల్లించేలా ఆదేశించాలని సుప్రీంకోర్టును పెద్దిరెడ్డి ఆశ్రయించారు. అయితే, ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు నేరుగా జోక్యం చేసుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం, ఈ అంశంపై ముందుగా ఆంధప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. దీనిపై పెద్దిరెడ్డి తరఫు న్యాయవాదులు ఇప్పటికే ఏపీ హైకోర్టులో 12 కేసులు దాఖలు చేసినట్లు సుప్రీంకోర్టుకు వివరించారు. అయినప్పటికీ, హైకోర్టు పరిధిలోనే ఈ అంశం పరిష్కారం కావాలని ధర్మాసనం స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో, సుప్రీంకోర్టు సూచనల మేరకు పెద్దిరెడ్డి తరఫు న్యాయవాదులు తమ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో ఈ కేసు ప్రస్తుతం హైకోర్టులోనే కొనసాగనుంది.

## అమరావతిలో మరోమారు అగ్నిప్రమాదం

### వరుస ప్రమాదాలపై చంద్రబాబు అనుమానం
### దర్యాప్తు చేసి నిగ్గు తేల్చాలని ఆదేశం

అమరావతి,మార్చి24: రాజధాని అమరావతిలో మరోసారి భారీ అగ్నిప్రమాదం జరిగింది. సోమవారం రాత్రి రాయపూడి సమీపంలో ప్రిన్సిపల్ సెక్రటరీల భవనాల వద్ద నిర్మాణ ప్రాంగణంలో చోటు చేసుకుంది. కాంట్రాక్టు సంస్థ మేఘా కంపెనీకి చెందిన ప్లాస్టిక్ పైపుల వద్ద అకస్మాత్తుగా నిప్పులు



చెలరేగాయి. దీంతో భారీగా మంటలు ఎగిసిపడటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ప్రమాద స్థలికి చేరుకుని సహాయక చర్యలను సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కాగా అమరావతిలో ఇటీవల కూడా భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ నెల 11న ఎల్ అండ్ టీకి చెందిన ప్లాస్టిక్ పైపులు తగలబడటంతో కోట్లాది రూపాయల నష్టం జరిగింది. రాజధాని అమరావతిలోని ప్రాంతం రాయపూడిలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో మంగళవారం సమీక్ష చేశారు. రాయపూడిలో హెచ్‌వోడీ టవర్ల నిర్మాణం వద్ద మెగా సంస్థకు చెందిన ప్లాస్టిక్ పైపులు రాత్రి దగ్ధమైన ఘటనపై ప్రాథమిక సమాచారాన్ని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. రాజధాని ప్రాంతంలో తరుచూ అగ్రిప్రమాదాలు జరగడంపై సీఎం అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రమాదమా, కుట్రకోణం ఉందా అనే విషయంలో సమగ్ర విచారణ జరపాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే మూడు ఘటనల్లో వివిధ కాంట్రాక్టు సంస్థలకు చెందిన నిర్మాణ సామాగ్రి దగ్ధమైందని తెలిపారు. రాజధాని అమరావతిలోని రాయపూడి వద్ద నూతనంగా నిర్మిస్తున్న అఖిల భారత సర్వీస్ అధికారుల టవర్ల సమీపంలో పైపులు కాలిపోయాయి. ఇది ప్రమాదమా...?, కుట్రకోణమా అనే దానిపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఇటీవల వెలగపూడి సమీపంలో సీడ్ యాక్సిస్ రోడ్ వద్ద కొందరు ఉద్దేశపూర్వకంగా పైపులకు నిప్పు పెట్టినట్లు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అలాగే మెగా సంస్థకు చెందిన పైపులకు కొందరు ఉద్దేశపూర్వకంగా నిప్పు పెట్టారా అనే కోణంలోనూ పోలీసులు విచారణ చేపట్టారు.

# పునర్విభజనతో మరిన్ని అవకాశాలు

- **పునర్విభజనపై వాస్తవిక దృక్పథంతో ముందుకు వెళ్దాం**
- **గెలుపే లక్ష్యంగా స్థానిక పోరుకు సిద్ధమవ్వండి**
- **నిలబడిన ప్రతి చోటా జనసేన జెండా ఎగిరేలా కష్టపడండి**
- **నియోజకవర్గాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్ళాలి**
- **వారంలో ఒకరోజు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం తప్పనిసరి**
- **పార్టీ బలంగా ఉంటేనే ప్రజాప్రతినిధులు బలంగా ఉంటారు**
- **పార్టీ నేతలకు జనసేనాని పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం**

విజయవాడ,మార్చి24: నియోజకవర్గాల పునర్విభజన వల్ల అవకాశాలు మరింత పెరుగుతాయని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో ఆయన సుమారు మూడు గంటలకు పైగా సమావేశమయ్యారు. పార్టీ బలోపేతంపై చర్చించారు. సభ్యత్వ నమోదు, పార్టీ కమిటీలపై చర్చించారు. నియోజకవర్గాల్లో సమస్యలపై ఆరా తీశారు. కమిటీల ఏర్పాటు విషయంలో పిఠాపురం మోడల్‌ని మిగతా నియోజక వర్గాల్లోనూ అమలు చేయాలని సూచించారు. కూటమి పార్టీల సయోధ్య విషయంలో దిశానిర్దేశం చేశారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమై పలు ముఖ్య అంశాలపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితులు, తాజా రాజకీయ పరిణామాలపై సమగ్రంగా చర్చించి నేతలకు పవన్ దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంలో ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా, వాస్తవిక దృక్పథంతో ప్రజాప్రతినిధులు ముందుకు వెళ్లాలని పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. 2009లో చివరిసారిగా పునర్విభజన జరిగినప్పుడు రాష్ట్రం, దేశంలో చోటు చేసుకున్న అంశాలను ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకోవా లన్నారు. నిబంధనలకు అనుగుణంగా, ప్రజాప్రయోజనమే పరమార్థంగా, సహేతుకంగా పునర్విభజన జరిగేలా జనసేన ప్రజా ప్రతినిధులు ముందుకు వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా జనసేన ప్రజాప్రతినిధులు అన్ని వర్గాలకు చేరువలో (రీచ్ అవుట్) ఉంటూ... నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో మంగళవారం విజయవాడలో సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నియోజక



వర్గాల పునర్విభజన నిర్ణయం వల్ల రాష్ట్రంలో అసెంబ్లీతోపాటు పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి. ఇప్పుడున్న నియోజకవర్గాలను 50 శాతం పెంచాలన్న కేంద్రం నిర్ణయం హర్షణీయం. కేంద్రం నిర్ణయంతో 88 అసెంబ్లీ సీట్లు, 12 వరకు పార్లమెంట్ సీట్లు కొత్తగా పెరుగుతాయి. అంటే కొత్తగా 100 మంది ప్రతినిధులను చట్ట సభలకు పంపించే అవకాశం వచ్చింది. దీనిని దృష్టిలో పెట్టుకొని డీలిమిటేషన్ ఎక్కడా దుర్వినియోగం కాకుండా చూసే బాధ్యత మనపై ఉంది. డీలిమిటేషన్ పై జనసేన ఏ విధంగా ముందుకు వెళ్లాలి? ఎటువంటి కార్యాచరణ అవలంబించాలి? అనే అంశాలపై సూచనలు చేయడానికి శాసనసభ్యులతో కూడిన కమిటీ నియమించాలని పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారికి సూచిస్తున్నాను. ఈ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా డీలిమిటేషన్ పై పార్టీ కార్యాచరణ నిర్దేశిరచుకుందాం. కొద్ది నెలల్లో రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు రానున్నాయి. కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రజా ప్రతినిధులు పని చేయాలి. క్షేత్రస్థాయిలో కూటమి పార్టీలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఏ ఎన్నిక జరిగినా గెలుపే లక్ష్యంగా కష్టపడాలి. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో అభిలషణీయమైన సంఖ్యలో గెలుపొందడం మన శ్రేణుల పోరాట పటిమకు నిదర్శనం. వచ్చే స్థానిక పోరులో గెలుపే లక్ష్యంగా సిద్ధంగా ఉండాలి. పార్టీ బలంగా ఉంటేనే ప్రజా ప్రతినిధులు బలంగా ఉంటారు. దానిని దృష్టిలో పెట్టుకొని పార్టీ బలోపేతానికి ప్రజా ప్రతినిధులు ముందుండి పని చేయాలి. ఉద్యమి సభ్యత్వం ఎంత అధికంగా ఉంటే పార్టీ అంత బలంగా ఉంటుంది. ప్రజాప్రతినిధులు ఎన్నికల ముందు వివిధ వర్గాలు ప్రజలు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, రైతులు, కార్మికులు, కర్షకులు, మహిళలను ఏ విధంగా కలిసి ఓట్లను అభ్యర్థించామో... అదే విధంగా, అదే రీతిలో ఇప్పుడు కూడా నిరంతరం వారిని కలిసి వారి కష్టసుఖాలు తెలుసుకోవాలి. కొన్ని అసాధ్యమైన కోరికలు వ్యక్తమైనప్పటికీ సాధ్యాసాధ్యాలను వారి ముందు ఉంచితే వారి మనసులు గెలుచుకోవడం కష్టం కాదు. వారంలో ఏదో ఒక రోజు నియోజకవర్గంలో ఒక ప్రాంతంలో ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించే కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేపట్టాలి. వాటి పరిష్కారానికి కృషి చేయాలి. దీని కోసం పక్కాగా ప్రణాళిక రూపొందించుకొని అమలు చేయాలి. నియోజకవర్గాల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికతో దృష్టి పెట్టాలి. వ్యవసాయం, ఉద్యోగ, ఉపాధి, పరిశ్రమలు ఇలా అన్ని రంగాలపై దృష్టి సారించి అన్ని వర్గాల ప్రజలకు దగ్గరవ్వాలి. కులాలు లేకుండా సమాజం నడవదు. ప్రతి కులాన్ని గౌరవిస్తూ ముందుకు వెళ్లాలి. ప్రతి శాసనసభ్యుడు రాజకీయ వాస్తవికతకు దగ్గరగా ఉంటూ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి.

ఈూష్ట్రంలో 8-12 శాతం వరకు యువత ఉన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో కూడిన మావన వనరులుగా వారిని తీర్చిదిద్దాలి.


జెన్ జి ఆలోచనలు అర్థం చేసుకోవాలి. వారిని చేరువ అవ్వడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలి. రాజకీయ కార్యకలాపాలకు కుటుంబ సభ్యులను ఎంత పరిమితి మేరకు అనుమతించాలో ప్రజాప్రతినిధులు ఎవరికి వారు లోతుగా ఆలోచన జరిపి నిర్ణయం తీసుకోవాలి. ఆ నిర్ణయం ప్రజలు హర్షించేలా ఉండాలి. వ్యక్తులు చేసిన పనులు వ్యక్తులకే పరిమితం అవ్వాలి. అంతే తప్ప వాటి ఆధారంగా పార్టీపై ప్రభావం పడకూడదు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా నిధులు సమకూర్చాము. వాటి సద్వినియోగంపై అందరూ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి. అవి క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేరువ కావాలి. జల్ జీవన్ మిషన్ 2 .0 కి ఈ రోజు ఎం.ఓ.యూ. చేసుకున్నాము. జల్ జీవన్ నిధులతో ప్రతి ఇంటికీ తాగు నీరు ఇచ్చే లక్ష్యంతో పని చేస్తున్నాము. ప్రతి నియోజకవర్గానికి పీఆర్ ఆర్డీ శాఖలు, ఆర్. డబ్ల్యు.ఎస్. ద్వారా నిధులు అందుతున్నాయి. వాటి ద్వారా చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు తెలియచెప్పాల్సిన బాధ్యత మీపైనే ఉంది' అన్నారు.

జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... 'సంఖ్యాపరంగా అసెంబ్లీలో జనసేన పార్టీ రెండో స్థానంలో ఉండటం మనందరికీ గర్వ కారణం. స్థానిక సంస్థల ఎన్నికలకు స్థానికంగానే వ్యూహరచన చేసుకోవాలి. డీలిమిటేషన్ లో చేర్పులు, మార్పులు, విభజన పక్రియలు జిల్లా యంత్రాంగం చేతుల్లో కేంద్రీకృతమై ఉంటాయి. గతంలో జరిగిన డీలిమిటేషన్ పక్రియ ఆధారంగా ఈ మాటలు చెబుతున్నాను. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి చోట గెలిచి నూటికి నూరు శాతం ఫలితాలు రాబట్టుకోవాలి అని కోరారు. లెజిస్లేటివ్ పార్టీ సమావేశం ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగింది. 3 గంటల సేపు కొనసాగిన ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రారంభోపన్యాసం చేశారు. ఆ తరువాత గ్రూపులుగా, విడివిడిగా అందరి సభ్యులతో కలిసి మాట్లాడారు. ఈ సమావేశంలో అనేక అంశాలు ప్రస్తావనకు వచ్చిన క్రమంలో ముఖ్యమైన అంశాల మీద అధ్యయనానికి పార్టీకి, సలహాలు, సూచనలు ఇవ్వడానికి ప్రజాప్రతినిధులతో అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీకి సూచించారు. చర్చించిన అంశాలు ప్రజలు, పార్టీకి ఉపయోగపడేలా మలుచుకోవాలని సూచించారు. ప్రతి నెల 3 లేదా 4వ వారంలో పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల అందరితో సమావేశమవుతానని చెప్పారు. వచ్చే నెల తొలి వారంలో ప్రజాప్రతినిధులతో పాటు పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తామని, ఈ సమావేశంలో రాజకీయంగా పార్టీ శ్రేణులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి చర్చిస్తామని చెప్పారు.

## సిఎం చంద్రబాబుతో సంజయ్ దత్ భేటీ

### అమరావతిలో ఫిలిం సిటీ వ్యవహారాలపై చర్చ

అమరావతి,మార్చి24: అమరావతిలో త్వరలోనే ఏపీలో భారీ సినీ స్టూడియోలు లేదా అంతర్జాతీయ స్థాయి ఫిలిం సిటీ నిర్మాణంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం కనిపిస్తోంది. మంగళవారం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సంజయ్ దత్ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. ఈ ఫిలిం సిటీని అమరావతి పరిసరాల్లో లేదా విశాఖపట్నంలో ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. సినిమా షూటింగ్‌ల కోసం ఏపీని ఒక గమ్యస్థానంగా మార్చడానికి ప్రభుత్వం



బృందం నేరుగా వెలగపూడిలోని సచివాలయానికి వెళ్లి ముఖ్యమంత్రిని కలిశారు. గత ఫిబ్రవరిలో ముంబై వేదికగా మంత్రి నారా లోకేశ్‌తో జరిగిన చర్చల కొనసాగింపుగానే ఈ పర్యటన సాగుతున్నట్లు తెలుస్తోంది. సంజయ్ దత్‌తో పాటు బాలీవుడ్‌కు చెందిన ముగ్గురు కీలక ప్రముఖులు ఈ భేటీలో పాల్గొన్నారు. గౌరవ్ దూబే , కునాల్ పటేల్, అనుజ్ కుమార్ వీరిలో ఉన్నారు.

రాష్ట్ర విభజన తర్వాత ఒక భారీ ఫిలిం సిటీ లేదా సినిమా హబ్ అవసరం ఎంతైనా ఉంది. గతంలో లోకేశ్‌తో జరిగిన భేటీలో సంజయ్ ఇస్తున్న రాయితీలు, మౌలిక సదుపాయాలపై సీఎం చంద్రబాబు సంజయ్ దత్ బృందానికి వివరించినట్లు తెలుస్తోంది.

ఏపీలో సినిమా ఇండస్ట్రీకి అవసరమైన లొకేషన్లు పుష్కలంగా ఉన్నాయి. సంజయ్ దత్ వంటి అగ్ర నటులు ఇక్కడ స్టూడియోలు లేదా ఫిలిం సిటీలను నిర్మిస్తే స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది. బాలీవుడ్, సౌత్ సినిమాల కలయికతో ఏపీ సినీ హబ్‌గా మారుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## మిట్టల్ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు వరం

### ఇక్కడి పారిశ్రామిక అభివృద్ధిలో కీలకం
### కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు

న్యూఢిల్లీ,మార్చి24: అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఏపీ పారిశ్రామిక రంగంలో చారిత్రాత్మక ఘట్టమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర తలరాతను మార్చనున్న మెగా స్టీల్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఇదని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌గా ఏపీ ప్రాజెక్ట్ రికార్డు సృష్టించనుందని తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. లక్షలాదిమందికి పైగా నిరుద్యోగులకు ప్రత్యక్షంగా,



పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనుందని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. ఏటా 17 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగనుందని వివరించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఈ ప్రాజెక్ట్ కీలక మైలురాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషితో ఈ భారీ ప్రాజెక్ట్ సాకారమైందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఆర్సెలార్ మిట్టల్ - నిప్పన్ స్టీల్ ఇండియా ప్లాంట్ ఇంజిన్‌గా మారనుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## పవర్ లిఫ్టింగ్‌లో అమలాపురం విద్యార్థుల ప్రతిభ

అమలాపురం,మార్చి24:: ఉమ్మడి తూర్పు- పశ్చిమగోదావరి జిల్లాల సబ్ జూనియర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో అమలాపురం మండలం ఇందుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుని లంక రాణి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ?. సబ్ జూనియర్స్ విభాగంలో 9వ తరగతి కి చెందిన సిహెచ్ సత్య గోపాలం బెంజ్ స్కాడ్ 110, బెంచ్ ప్రెస్ 45, డెడ్ లిఫ్ట్ 120 మొత్తం 270 కేజీలు, వి బాలాజీ బెంచ్ స్కాడ్ 70, బెంచ్ ప్రెస్ 30, డెడ్ లిఫ్ట్ 90 మొత్తం 190 కేజీలు బరువు ఎత్తి 3వ స్థానం సాధించారన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో సర్పంచ్ చొల్లంగి శివాలిని, ఎస్ఎంసి ఛైర్మన్, సభ్యులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు విజయం సాధించిన విద్యార్థులను, ఆ విద్యార్థులకు మంచి తర్ఫీదునిచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వీరమల్లు నరసింహారావు (బుజ్జి) ను అభినందించారు.

## యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి







**హనుమకొండ 24 మార్చి (సాక్ష్యం)** యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రంజిత్ కుమార్ అన్నారు. హన్మకొండ జిల్లా న్యాశాయంపేట జాగీర పోచంపల్లిలో తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, వరంగల్ వెస్ట్ జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇనుగాల రాధిక ఆధ్వర్యంలో 7 రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక శిబిరం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నేటి యువత దేశ భవిష్యత్తు అని, వారు శాస్త్రీయ ఆలోచనతో ముందుకు సాగిపోతేనే భారతదేశం సమగ్రాభివృద్ధి సాధించగలదని సిఐ రంజిత్ కుమార్ అన్నారు. ఎస్ ఐ వెంకన్న మాట్లాడుతూ యువత సామాజిక మాధ్యమాలను సరైన విధంగా వినియోగించుకోవాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోలి శ్రీలత మాట్లాడుతూ సమాజ సేవ మన జీవన విధానంలో భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోలి శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. మాలతి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఐ. రాధిక, గవర్నమెంట్ హైస్కూలు హెడ్ మాస్టర్ సరోజ, జిపిఎస్ పోచంపల్లి హెడ్ మాస్టర్ జి. ఉప్పలయ్య ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

### తెలంగాణ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అసెంబ్లీ విప్‌ను కలిసి ప్రజెంటేషన్ ఇచ్చిన సేవలల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,

## ఎంపీ ఎమ్మెల్యే కంటెస్టెడ్ కాండేట్ సపవట్ సుమన్



**హైదరాబాద్ సాక్ష్యం న్యూస్ సిటీ 24** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్లలో ఎస్టి డిక్లరేషన్ గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అదేవిధంగా అసెంబ్లీలో ప్రస్తావించాలని సుమన్ కోరారు.. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతికి కేటాయించిన నిధులు 2.5 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. అదేవిధంగా సేవలాల్ మహారాజ్ విగ్రహాన్ని సేవాలాల్ ట్రైబల్ మ్యూజియం ను ఏర్పాటు చేయాలని సుమన్ కోరారు.. తండా పంచాయతీలకు ప్రతి గ్రామ పంచాయతీకి 25 లక్షల రూపాయలు నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు.. అదేవిధంగా తెలంగాణ బడ్జెట్లో గిరిజనలకు కేటాయించిన నిధులను దారి మళ్ళిస్తూ గిరిజన అభివృద్ధికి అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేసి, ప్రత్యేకంగా ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.. చేవెళ్ల ఎస్టీ డిక్లరేషన్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి గిరిజన లంబాడీలను న్యాయం చేయాలని కోరారు.. ఈ విషయాలపై అసెంబ్లీలో చర్చ జరపాలని ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ని సేవాలాల్ సేన బృందంతో సుమన్ విజ్ఞప్తి చేశారు


## కిమ్స్ ఆసుపత్రిలో క్షయ వ్యాధి అవగాహన సదస్సు





**చిట్యాల మార్చ్ 24(సాక్ష్యం);** క్షయవ్యాధి పట్ల ఎవరు భయపడాల్సిన అవసరం లేదని మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్మోహన్ అన్నారు. నార్కట్ పల్లి కామినేని ఆసుపత్రిలో మంగళవారం నాడు ప్రపంచ క్షయ వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు ఉండటం, రక్తంతో దగ్గు రావడం,బరువు తగ్గడం,ఆకలి లేకపోవడం,రాత్రి వేళలో చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.సరైన సమయంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని వైద్యులు తెలిపారు.ప్రజలు అపోహలను విడిచిపెట్టి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని కోరారు.కామినేని ఆసుపత్రిలో క్షయ వ్యాధికి ఉచితంగా సమర్థవంతమైన చికిత్స అందుబాటులో ఉందని తెలియజేశారు.లక్షణాలు ఉన్నవారు ఆలస్యం చేయకుండా ఆస్పత్రిలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లూథర్,ప్రిన్సిపల్ డా బాబాసాహెబ్,ఆస్పత్రి అడ్మినిస్ట్రేషన్ డా రంగారావు, పల్మనాలజీ హెచ్ఓడి డా రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**చిట్యాల మార్చ్ 24(సాక్ష్యం);** తెలంగాణ రాష్ట్రంలో వడ్డెర కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాక్ డ్రిల్లింగ్ యూనియన్ సభ్యులు అన్నారు.చిట్యాల పట్టణంలో మంగళవారం నాడు రాక్ డ్రిల్లింగ్ యూనియన్ రాష్ట్ర స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ వడ్డెర కులానికి చెందిన ప్రజలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు.శ్రమదోపిడి జరుగుతుందని కష్టానికి తగిన కూలి దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,హైదరాబాదులో ఇండ్ల స్థలాల కేటాయించాలని డిమాండ్ చేశారు. రోజువారి కూలీ రేట్లు పెంచుతూ యూనియన్ కీలక నిర్ణయాలు తీసుకుంది రోజువారి ఎంగేజ్ వేతనము రూ.7500,ఒక ఫీట్ కు రూ.45,బోరు బండి మొరం రూ. 100, రాయి రూ.130 చొప్పున నిర్ణయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివరాత్రి వెంకటేష్, రూపని రాజా,విజయ్ కుమార్, వరికుప్పల వెంకటేష్, మనోజ్ శ్రీరామ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ముఫ్త్ బిజిలి యోజన ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు

### – జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా (సాక్ష్యం)మార్చి 24:** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చి విద్యుత్ బిల్లులను తగ్గించడమే లక్ష్యంగా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన ప్రచార వాహనాన్ని రెడ్ కో ఆదిలాబాద్ డి.ఎం. ఎల్. శ్రీనివాస్, టి జి ఎన్ పి డి సి ఎల్ ఎస్.ఈ. రాజన్న ఇతర అధికారులతో కలిసి ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇండ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకుని ప్రతి నెల 360 యూనిట్ల వరకు విద్యుత్ పొందవచ్చని తెలిపారు. దేశవ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా పథకం అమలు చేయడం జరుగుతుందని, 1 కిలో వాట్ కు 30 వేల రూపాయలు, 2 కిలోవాట్లకు 60 వేల రూపాయల రాయితీ కాగా 18 వేల రూపాయల వరకు ప్రతి కిలోవాట్ కు, జి.హెచ్.ఎస్./ఆర్.డబ్ల్యూ.ఎ. (సాధారణ సౌకర్యాలు, ఈ.వి. చార్జింగ్) కోసం 500 కిలోవాట్ల వరకు రాయితీ అందుబాటులో ఉంటుందని, 3 కిలోవాట్లు అంతకంటే ఎక్కువ విద్యుత్తుకు 78 వేల రూపాయలు కాగా రాయితీ మొత్తం నేరుగా వినియోగదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. సోలార్ ద్వారా నెలవారి వినియోగం, విద్యుత్ బిల్లులు, కాలుష్యం తగ్గించుకోవచ్చని, మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు సరఫరా చేస్తే నెట్ మీటరింగ్ ద్వారా డిస్కం నుంచి అదనపు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. గృహ విద్యుత్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు, సోలార్ కు అనుకూలమైన సొంత రూఫ్ టాప్ కలిగి గతంలో సోలార్ రాయితీ పొంది ఉండకూడదని తెలిపారు. జాతీయ పోర్టల్ ద్వారా www.pmsuryaghar.gov.in లో,ఙౕౕధికృత వెండర్లఙౕౕంపిక, దరఖాస్తు ట్రాకింగ్ చేసుకోవచ్చని, 3 కిలోవాట్ల వరకు సోలార్ వ్యవస్థకు షూరిటీ అవసరంలేని వడ్డీ రుణ సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డి.ఈ. – మంచిర్యాల డి.మల్లేశం, ఎ డి ఈ – కమర్షియల్ జి. మోహన్ రెడ్డి, ఎ డి ఈ – మంచిర్యాల రూరల్ రాజశేఖర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిని ముందుగా గుర్తిస్తే నయం చేయవచ్చు

### – జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**మంచిర్యాల జిల్లా(సాక్ష్యం)మార్చి 24:** క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం టి. బి. ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సుధాకర్ నాయక్ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చని తెలిపారు. 100 రోజుల పాటు క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, తెమడ పరీక్ష, ఎక్స్ రే తీసుకోవడం ద్వారా క్షయ వ్యాధిని గుర్తించవచ్చని, సరైన సమయంలో చికిత్స అందించినట్లయితే పూర్తిగా నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీల పరిధిలో పరీక్షలు, చికిత్స, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు అయినట్లయితే వ్యాధి నివారణ మరింత సులభతరం అవుతుందని తెలిపారు. క్షయ ప్రభావిత ప్రాంతాలలో 14 సంవత్సరాల పైబడిన వారందరికీ పరీక్షలు చేయడం జరుగుతుందని, మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, పోషకాహార లోపం, క్యాన్సర్ వంటి అసంక్రమణ వ్యాధులను గుర్తించడం ద్వారా క్షయ వ్యాధిని ముందుగానే గుర్తించి చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సకాలంలో పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా శరీరంలో రోగ నిరోధక శక్తి పెంపొందించుకోవచ్చని, ప్రజలు సొంత ఆలోచనతో మందులు వినియోగించకూడదని, ప్రజల సౌకర్యార్థం జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖాన, పల్లె దవాఖాన, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా ఉచితంగా సేవలు అందించడం జరుగుతుందని, వైద్యుల సలహా మేరకు మాత్రమే మందులు వినియోగించాలని తెలిపారు. క్షయ వ్యాధి నివారణలో భాగంగా ఆరోగ్య ఉపకేంద్రాల వైద్యులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. వ్యాధి పూర్తిగా నయం అయ్యేవరకు తప్పనిసరిగా వైద్యుల సూచన ప్రకారం మందులను వినియోగించాలని, వ్యాధి నయం అయిన తరువాత వైద్య పరీక్షల నివేదిక అనంతరం వైద్యుల సూచన మేరకు మాత్రమే మందుల వినియోగం ఆపాలని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు కీలు ఫౌండేషన్ ద్వారా డా. రాజ్ కిరణ్ సంస్థ ద్వారా న్యూట్రిషన్ కిట్లను అందించడం జరిగిందని, ఈ కిట్లు వినియోగించడం ద్వారా వ్యాధిని ఎదుర్కొనవచ్చని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నిశ్చయ భూషణ్ యోజన క్రింద ప్రతి నెల 1 వేయి రూపాయలు పోషణ మధ్యము చికిత్స కాలం వరకు అందించడం జరుగుతుందని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులు దగ్గిన, తుమ్మిన క్షయ క్రిములు బయటకు వస్తాయని, మాస్క్ ధరించినట్లయితే నియంత్రించవచ్చని, సాధ్యమైనంత వరకు గాలి, వెలుతురు ఉన్న ప్రాంతాలలో ఉండాలని తెలిపారు. జిల్లాలో 759 మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సలు అందించడం జరుగుతుందని, పోషకాహారం కోసం డి బి టి ద్వారా 150 మంది రోగులకు 6 వేల రూపాయల చొప్పున పోషకాహారం కోసం అందించడం జరుగుతుందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో ప్రజలలో వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమాలుఙౕౕనిర్వహించి వ్యాధిగ్రస్తులను తొందరగా గుర్తించడం, సమయానికి మందులు అందించడం జరుగుతుందని, జిల్లాలోని రోగులకు పోషకాహారం అందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, క్షయ వ్యాధి రహిత జిల్లాగా మంచిర్యాలను తీర్చిదిద్దుదామని తెలిపారు. అనంతరం ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఆరోగ్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం పొన్నారం గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ తో కలిసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులకు సరైన అవగాహన కల్పించి నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా వివరించాలని, పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించాలని తెలిపారు. గ్రామంలో నర్సరీని సందర్శించి వేసవి అయినందున సకాలంలో నీటిని అందించి మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, వైద్యాధికారులు డా. అరుణ శ్రీ, డా. రమేష్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సి పి ఓ లు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కలెక్టరేట్ వద్ద ఆశా వర్కర్ల ధర్నా

### – మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంఘీభావం



**నర్సంపేట ,మార్చి 24 (సాక్ష్యం న్యూస్ ) :** ఆశా వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత 15 రోజుల నుండి సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని తెలంగాణ గ్రామీణ ఆశా వర్కర్ల సంఘం ( బి ఆర్ టి యు అనుబంధ ) బి.ఆర్ .టి.యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కాలువల లలిత విమర్శించారు. తెలంగాణ గ్రామీణ ఆశా వర్కర్ల సంఘం ( బి ఆర్ టి యు అనుబంధ ) ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు నుండి భారీ ప్రదర్శన నిర్వహించి, వరంగల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం ఆశా వర్కర్ల ధర్నాకు మద్దతుగా నిలిచిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 18 వేల కనీస వేతనం ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన ఆ దిశగా ప్రభుత్వ చర్యలు లేవని, మొన్న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో ఆశా వర్కర్లకు ఒక్కరూపాయి కేటాయించకుండా 18 వేల రూపాయల వేతనం ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. జిల్లాలో ఇద్దరు మహిళలు ఉన్న ఆశా ఆడబిడ్డలు రోడ్ల మీదకి వస్తున్నా వారికి పట్టింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉంటే వారి కుటుంబాల జీవనం కొనసాగడం ఎలా అని ప్రశ్నించారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు బి.ఆర్.ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బండారి మంజుల, బి ఆర్ టి యు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రవి, వరంగల్ బిఆర్ టి యు జిల్లా నాయకులు పాలడుగుల రమేష్, నాయకులు మహేశ్వరి, సంధ్య, లత, అనిత, సాలమ్మ, వసుమతి, మంజుల, సునీత, జ్యోతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్మికుల పెండింగ్

## సమస్యలు వెంటనే పరిష్కరించాలి: జిట్ట నగేష్




**చిట్యాల మార్చ్ 24(సాక్ష్యం);** మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కనీస వేతనం మున్సిపల్ కార్మికులకు అందించాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ జరిపే చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెలుతున్న కార్మికుల డి.సి.యం ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ సభ్యులు పాల లక్ష్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు మేడి శోభ,జనపాల జ్యోతి,యమున, అండాలు, ధనలక్ష్మి,వరమ్మ, కిషన్, శేఖర్,రమణ, నరేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు



**చిట్యాల మార్చ్ 24(సాక్ష్యం);** చిట్యాల మండలం నేరడ గ్రామంలో మంగళవారం నాడు చిట్యాల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పశు వైద్య శిబిరం ను చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి ప్రారంభించారు.58 ఆవులకు 103 గేదెలకు గాలి కుట్టు వ్యాధి నివారణ టీకాలు వేసారు. అనంతరం ఎంసీ చైర్మన్ మాట్లాడుతూ మూగ జీవాలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని అన్నారు ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకటేశం, మార్కెట్ కమిటీ కార్యదర్శి జానయ్య,వెటర్నరీ డాక్టర్లు వి అభినవ్ జే అమరేందర్, చిట్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, కోనేటి యాదగిరి,దుబ్బాక అరుణ వెంకటరెడ్డి, నాయకులు శిర బోయిన కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం కోరుతూ గీసుగొండ
# పోలీస్ స్టేషన్ ముందు బాధితులు ధర్నా

– న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు: కుటుంబ సభ్యులు



**వరంగల్, 24 మార్చి (సాక్ష్యం)** వరంగల్ జిల్లా గీసుగొండ మండలం గొర్రెకుంట గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మాజీ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు లాదెల్ల రాజు అనుమానాస్పద మృతికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు గీసుగొండ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. రాజు మృతి జరిగి ఆరు నెలలు గడిచినా ఇప్పటివరకు పోలీసులు సరైన విచారణ జరపలేదని,కూతురు ల్యాదల్ల శ్రేష్ట రాజ్,కుటుంబం తో పాటు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మృతికి గల అసలు కారణాలు వెల్లడించకపోవడమే కాకుండా ఫోరెన్సిక్ నివేదిక కూడా ఇంకా అందలేదని వారు ఆరోపిస్తున్నారు. మృతుడి శరీరంపై అనుమానాస్పద గాయాలు ఉన్నప్పటికీ కేసును హత్యగా పరిగణించకపోవడంపై కుటుంబ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.హత్యకు గల కారణాలను వెలికితీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు తమ నిరసన కొనసాగిస్తామని కుటుంబీకులు, గ్రామస్తులు స్పష్టం చేశారు.

## న్యాయవాద రక్షణ చట్టం
# న్యాయవాదులకు రక్షణ కవచంలాగ ఉంటుంది

– చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్యం వెంకటాచలపతి





**చౌటుప్పల్ మార్చి 24 (సాక్ష్యం )**చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదా రక్షణ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరుపున అసెంబ్లీ లో ఆమోదం తెలిపినందుకు చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్యం వెంకటాచలపతి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాద రక్షణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదం తెలిపినందుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ న్యాయవాద రక్షణ చట్టం న్యాయవాదులకు రక్షణ కవచం లాగ ఉంటుందని తెలియచేశారు. కార్యక్రమం లో భారసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, న్యాయవాదులు ఎలామోని శ్రీనివాస్, ఉడుగు శ్రీనివాస్, పిట్టల బిక్షమయ్య, తడక మోహన్, జెల్ల రమేష్, తాడూరి పరమేష్, రిక్కల సుధాకర్ రెడ్డి, కాయ్యుం, శ్రీకాంత్, శ్రీశైలం, విజయ్, భరత్,నాగరాజు, నర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## హైవే విస్తరణలో భాగంగా చౌటుప్పల్
# చెరువు నుండి అలుగు కాలువ నిర్మాణం చేయాలి

– 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ



**చౌటుప్పల్ మార్చి 24 (సాక్ష్యం)** చౌటుప్పల్ చెరువు నుండి అలుగు కాలువ నిర్మాణం చేయాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావనికి మంగళవారం సిపిఎం పార్టీ నాయకులతో కలిసి ప్రతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చౌటుప్పల చెరువు నిండినప్పుడు అలుగు నుండి వెళ్లే నీళ్ల కాలువ ఒకవైపు డ్రైనేజీ ద్వారానే వెళ్లడంతో చౌటుప్పల వ్యాపార సముదాయాలలోకి, కాలనీ లోకి నీళ్లు రావడం, రోడ్డుపైన నీళ్లు చేరడం వల్ల ఒకపక్క వ్యాపారస్తులు మరోపక్క ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని హైవే విస్తరణలో భాగంగా రెండు వైపులా డ్రైనేజీలలో అలుగునీరు వెళ్ళే విధంగా నిర్మాణం జరిగేలా చూడాలని మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు బండారు నరసింహ, బత్తుల శ్రీశైలం, గోపగోని లక్ష్మణ్, బొడ్డు అంజిరెడ్డి, బత్తుల దాసు, రాజు తదితరులు ఉన్నారు.

## శాసన మండలి చైర్మన్
# గుత్తాను కలిసిన కాంగ్రెస్ నాయకులు





**చిట్యాల మార్చ్ 24(సాక్ష్యం);** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళ వారం నాడు అసెంబ్లీ ఆవరణలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ప్రభుత్వ విప్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, శాసనమండలి విప్ అద్దంకి దయాకర్, మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా పుష్పగుచెం కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి,జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు,మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య, వార్డు మెంబర్లు జన్నపాల శ్రీను, మేడబోయిన స్వాతి శ్రీను, యువజన నాయకులు బోయ స్వామి,జన్నపాల రామ్ తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకుంటలో సిసిరోడ్డు శంకుస్థాపన

– సర్పంచ్ పాలకి సురేష్





**కోదాడ మార్చి 24, (సాక్ష్యం)** మండల పరిధిలోని ద్వారకుంట గ్రామం నెమలిపురి కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి సిసి రోడ్డు పనులకు గ్రామ సర్పంచ్ పాలకి సురేష్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులు రూ.10 లక్షలతో ఈ రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రహదారి దుస్థితి కారణంగా వాహనదారులు, గురుకుల విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన సిసి రోడ్డు పనులు ప్రారంభించినట్లు చెప్పారు. పల్లె దివకానకు వెళ్లే వారికి కూడా ఈ రహదారి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పత్తిపాక వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేశాయిపేటలో ప్రత్యేక వైద్య శిబిరం




**వరంగల్ 24 మార్చి (సాక్ష్యం)** కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాలతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేశాయిపేట వైద్య అధికారి డాక్టర్ భరత్ కుమార్ మంగళవారం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి విచ్చేసిన ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ కావేటి కవిత రాజు సురేష్ జోషి బసవరాజ్ కుమారస్వామి ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరంలో పిల్లల, స్త్రీల , ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, కంటి మరియు దంత వైద్యులు పాల్గొంటున్నారని వీరి ద్వారా ప్రజలకు ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు చికిత్సలు అందిస్తారని ప్రజలు ఇందులో పాల్గొని వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. స్త్రీలకు సంబంధించిన సమస్యలు ఆర్థోపెడిక్ సమస్యలు సాధారణ ఆరోగ్య సమస్యల పైన కంటికి సంబంధించిన దంతానికి సంబంధించిన సమస్యల పైన స్పెషలిస్ట్ డాక్టర్లతే వైద్యం నిర్వహిస్తున్నామని ప్రభుత్వ ఆదేశాల ప్రకారము ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలోని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపినారు. నేడు ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న 148 మందికి వైద్య చికిత్సలు చేశారు. 26 మందికి రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ డాక్టర్ కొమురయ్య ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఇక్బత్ అహ్మద్ డాక్టర్ విజయకుమార్ స్పెషలిస్ట్ వైద్యులు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ పట్టణ ప్రాథమిక ఆరోగ్య దేశాయిపేట సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# తెలంగాణ బడ్జెట్లో గిరిజనులను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

– ఈనెల 25న చలో అసెంబ్లీ ముట్టడి – సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి సఫావట్ సుమన్ నాయక్



**హైదరాబాద్ సాక్ష్యం న్యూస్ సిటీ 24** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో గిరిజనులకు పాలిట శాపంగా మారిందని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంపీ ఎమ్మెల్యే కంటెస్టెంట్ క్యాండిడేట్ సపవట్ సుమన్ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ఇది పూర్తిగా ప్రజావ్యతిరేక బడ్జెట్లి అని సుమన్ ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో గిరిజనులకు తీరని అన్యాయం చేశారని సుమన్ ఆరోపిస్తూ ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2026 27 బడ్జెట్లో గిరిజన సంక్షేమానికి కేవలం 7937 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు.. ఈ నిధులతో గిరిజనులకు చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన 15 రకాల హామీలకు 25వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా ఈ అరా కొర నిధులతో హామీలను ఎలా అమలు చేస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.. అదేవిధంగా గత రెండు ఏడాది బడ్జెట్ గిరిజనుల్ల సంక్షేమానికి 10, 158 కోట్లు కేటాయించగా కేవలం 3700 కోట్లు మాత్రమే ఖర్చు చేసి మిగిలిన 6000 కోట్ల రూపాయలను దారి మళ్ళించి లూటీ చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం పై సుమన్ మండిపడ్డారు అదేవిధంగా గిరిజనులకు దశాబ్దాలుగా రుణాలు అందించే ట్రైకార్ సంస్థకు గ తేడాది 300 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం ఆ సంస్థను పూర్తిగా రద్దు చేసే కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. గిరిజన యువ వికాసం పేరుతో గత ఏడాది 1360 కోట్లు కేటాయించి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా గిరిజనులకు యువతకు మోసం చేసిందని కాంగ్రెస్ పై సుమన్ మండిపడ్డారు.. అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్న డిక్లరేషన్ హామీలు ఇప్పుడు గాలికి వదిలేసారని ఆరోపించారు.. గిరిజనులకు నిధులు ఇవ్వకుండా నీతులు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గిరిజన బిడ్డలు భవిష్యత్తులో తగిన బుద్ధి చెప్తారని సుమన్ హెచ్చరించారు తెలంగాణ రాష్ట్రంలో ఏఐసీసీ నియమించిన కో ఆర్డినేషన్ కమిటీలో ఒక్క లంబాడి నాయకుడు లేకపోవడం అంటే లంబాడీలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా అణచి వేసే కుట్ర జరుగుతుందని ఆరోపించారు.. ఒకవైపు ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చింది లంబాడి లేనని చెప్పుకుంటూ మరోవైపు వారికి మంత్రి పదవి ఇవ్వకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు.. రెండున్నర ఏళ్ళు గడుస్తున్న మంత్రి పదవి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ కల్లిబుల్లి కబుర్లు చెప్తున్నారు అని సుమన్ మండిపడ్డారు...

## గోల్ తండా గ్రామపంచాయతీ
## జింకల గూడెం గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

– గ్రేటర్ ఇన్ఫ్రా సిఎండి హజి సయ్యద్ మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్



**సాక్ష్యం న్యూస్ మార్చి 24- 2026 పాలేరు** మండల పరిధిలోని గోల్ తండ గ్రామపంచాయతీ శివారు జింకల గూడెం గ్రామంలో ప్రజలకు నీటి ఎద్దడి ఇబ్బందిగా ఉండడం తో జింకల గూడెం గ్రామానికి చెందిన గ్రేటర్ ఇన్ఫ్రా హజీ సయ్యద్, మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్ హార్థిక సహకారం తో గోల్ తండా గ్రామపంచాయతీ పరిధి లోని జింకల గూడెం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామంలో తీవ్రంగా ఉన్న వాటర్ ప్రాబ్లమ్‌ను దృష్టిలో ఉంచుకొని బోర్ వేయించగా, ఆ బోర్ విజయవంతంగా నీరు ఇవ్వడం ద్వారా గ్రామస్తులకు పెద్ద ఊరటనిచ్చింది. ఈ సందర్భంగా గోల్ తండా సర్పంచ్ బానోత్ సుజాత అనిల్ కుమార్ , గ్రామ ప్రజల తరఫున సయ్యద్ ఇమామ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోల్ తండా సర్పంచ్ బానోత్ సుజాత అనిల్ కుమార్, ఉప సర్పంచ్ షేక్ చందు, చారిటబుల్ ట్రస్ట్ కో చైర్మన్ సయ్యద్ సిలార్, సయ్యద్ ఇమామ్, సయ్యద్ మదార్(డీలర్), షేక్ కరీం, సయ్యద్ మదర్, వార్డ్ నెంబర్- సయ్యద్ జాఫర్, సయ్యద్ హుస్సేన్ తదితర గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# రామాలయ నిర్మాణ స్థల పరిశీలన







**కోదాడ మార్చి 24, (సాక్ష్యం)** కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పక్కన నిర్మించతలపెట్టిన రామాలయ నిర్మాణ స్థలాన్ని బలుసుపాడు గురుధాం పీఠాధిపతి గంటేల వెంకటరమణ మంగళవారం పరిశీలించారు. అనంతరం ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొని, భక్తులకు ఆశీర్వాదాలు అందజేశారు. నల్లబండగూడెంతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. గ్రామంలో పాఠశాలలో చదువుకునే రోజులు గుర్తుచేసుకొని, అప్పటి మిత్రులతో మాట్లాడి వివరాలడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ టెంపుల్ చైర్మన్ ముంద్రా రమారావు, సర్పంచ్ అల్సకాని భవాని శరభేశ్వరరావు, సాయిబాబా ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, ఎన్ సీతయ్య, రామారావు, నల్లపాటి శ్రీనివాసరావు, ముత్తయ్య సుబ్బారావు, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, సుధాకర్, యరమాల శ్రీను, ఏ శ్రీనివాసరావు, బత్తుల బ్రహ్మయ్య, కే శేషు, పెద్దబ్బాయ్, నారాయణ పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్ బ్రోచర్ విడుదల



**కోదాడ మార్చి 23, (సాక్ష్యం)** రన్ ఫర్ జీసస్ బ్రోచర్ ను మంగళవారం కోదాడలో పాస్టర్స్ నాయకులు ఆవిష్కరించారు. పలువురు పాస్టర్స్ మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండగల సందర్భంగా ఏప్రిల్ 4వ తేదీన కోదాడలో నిర్వహించనున్న రన్ ఫర్ జీసస్ లో క్రైస్తవులు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోర్ కమిటీ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, డిసిప్లిన్ కమిటీ చైర్మన్, రెవ. డాక్టర్ వి యేసయ్య, వైస్ చైర్మన్ గుడిబండ ఎషయ్య, కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ అధ్యక్షులు బ్రదర్ రామారావు, గౌరవ సలహాదారు డేవిడ్ రాజారావు వర్క్ ఇన్ ప్రెసిడెంట్ రమేష్, శ్రీనివాసగౌడ్, సెక్రటరీ కొర్నేలీ, పాస్టర్ పాలు చారి, మోతే ప్రెసిడెంట్ లాజర్, పాస్టర్ యూత్ అధ్యక్షులు సురేష్,పాస్టర్ రూపస్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి
## దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభ అవార్డు



**సాక్ష్యం న్యూస్ మార్చ్ 24-2026 పాలేరు** ఖమ్మం జిల్లా లో జరిగిన క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసుంధర కు ఉత్తమ ప్రతిభ అవార్డు మరియు సర్టిఫికెట్ జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి డాక్టర్ సుబ్బారావు ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వేణు మాధవ్ చేతులమీదుగా సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రామారావు మాట్లాడుతూ క్షయవ్యాధి నిర్మూలన దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో సామర్థవంతంగా అమలు చేయడం రోగులను గుర్తించి వెంటనే చికిత్స అందించడం రోగులకు అవగాహన కల్పించడం పూర్తి కోర్సు పూర్తి చేయించేలా కృషి చేయడం ద్వారా టీవీ నియంత్రణలో మంచి ఫలితాలు సాధించినట్లు నిరంతరం పర్యవేక్షణ కల్పించడం వంటి అంశాలలో సుబ్లేడ్ పి హెచ్ సి డాక్టర్ వసుంధర చేసే సేవలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని, క్షయవ్యాధి నిర్మూలనలో ప్రతి ఆరోగ్య కార్యకర్త పాత్ర కీలకమని డాక్టర్ వసుంధర వంటి వైద్యులు చూపుతున్న అంకితభావం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.



## రూ. 15 వేల కోట్లకు అమ్ముడైన

# రాజస్థాన్ రాయల్స్!

రాజస్థాన్ రాయల్స్ అమ్మకం ప్రక్రియ ఎట్టకేలకు పూర్తయింది. కల్ సోమాని నేతృత్వంలోని కన్సార్టియం 1.63 బిలియన్ డాలర్లకు జట్టును కొనుగోలు చేసింది. ఈ క్రమంలో 1 బిలియన్ డాలర్లకు అమ్ముడైన తొలి ఐపీఎల్ జట్టుగా ఆర్ఆర్ నిలిచింది. కల్ సోమాని కన్సార్టియానికి వాల్‌మార్ట్ కుటుంబానికి చెందిన అమెరికన్ వ్యాపారవేత్త రాబ్ వాల్టన్, అలాగే ఎంఎఫ్ఎల్ జట్టు డెట్రాయిట్ లయన్స్‌లో మెజారిటీ వాటాలు కలిగిన హాంప్ కుటుంబం నుంచి ఆర్థిక మద్దతు లభించింది. ఐపీఎల్ చరిత్రలోనే ఇది అత్యంత ఖరీదైన డీల్. ఈ డీల్‌తో రాజస్థాన్ రాయల్స్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఫ్రాంచైజీగా నిలవనుంది.ఐపీఎల్ 2026 ముగిసిన తరువాత కొత్త యాజమాన్యం బాధ్యతలను స్వీకరించనుంది. గతంలో సంజీవ్ గోయెంకాకు చెందిన ఆర్‌పిఎస్‌జి గ్రూప్ లక్నో సూపర్ జెయింట్స్‌ను 940 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయగా.. టొరెంట్ గ్రూప్ గుజరాత్ టైటాన్స్‌లో 67 శాతం వాటాను 575 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అమెరికాకు చెందిన పారిశ్రామికవేత్త అయిన సోమాని ఇప్పటివరకు రాజస్థాన్ రాయల్స్‌లో మైనారిటీ వాటాను కలిగి ఉన్నారు. ఆయన 2021లోనే రాజస్థాన్ రాయల్స్‌లో కొంత పెట్టుబడులు పెట్టారు. ఇక తాజాగా ఇప్పుడు మొత్తం 100 శాతాన్ని దక్కించుకున్నారు. అరిజోనాకు చెందిన సోమానీ.. డేటా ప్రైవసీ, ఎడ్‌టెక్, క్రీడా సాంకేతికత తదితర రంగాల్లో 15 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఎంట్రప్రెన్యూర్. ఆయన ఇంట్రాఎడ్జ్, ట్రూయో, ఏఐ, అకాడెమియన్ వంటి సంస్థలకు ఫౌండర్. అంతేకాకుండా మోటార్ సిటీ గోల్ఫ్ క్లబ్‌కు సహ–యజమాని, టిఎమ్‌ఆర్‌డబ్ల్యూ స్పోర్ట్స్, టిజిఎల్ గోల్ఫ్ లీగ్‌లలో తొలి పెట్టుబడిదారులలో ఒకరు.



## ఆటగాళ్లకు రికీ పాంటింగ్

# దిశానిర్దేశం

ఐపీఎల్ 2026 వేట మొదలైంది. గత సీజన్‌లో తృటిలో చేజారిన టైటిల్‌ను ఈసారి ఎలాగైనా ముద్దాడాలని పంజాబ్ కింగ్స్కంకణం కట్టుకుంది. ఈ క్రమంలోనే జట్టు కొత్త హెడ్ కోచ్, ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ రంగంలోకి దిగారు. చండీగఢ్ వేదికగా జరుగుతున్న ప్రాక్టీస్ క్యాంప్‌లో చేరిన పాంటింగ్, అడుగు పెట్టడమే ఆలస్యం ఆటగాళ్లకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. నెట్స్‌లో కేవలం బంతులు విసరడం, బ్యాట్ ఊపడం మాత్రమే సరిపోదని, మానసికంగా, శారీరకగా యుద్ధానికి సిద్ధం కావాలని కుండబద్దలు కొట్టారు. మార్చి 31న న్యూ చండీగఢ్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో పంజాబ్ కింగ్స్ తన తొలి మ్యాచ్ ఆడబోతుంది. ఈ నేపథ్యంలో రికీ పాంటింగ్ ఆటగాళ్లకు దిశానిర్దేశం చేశారు. “కేవలం నెట్స్‌లో సమయం గడపడం వల్ల ఎలాంటి ప్రయోజనం అనేది ఉండదు. టెక్నికల్ గా, ఫిజికల్ గా, అంతకంటే ముఖ్యంగా మెంటల్ గా మ్యాచ్‌కి సిద్ధంగా ఉండాలి” అని ఆయన తేల్చి చెప్పారు. ట్రైనింగ్ సెషన్లు అంటే కేవలం అలవాటు కోసం చేసేవి కాదని, మనల్ని మనం ఒక విజేతగా మలచుకునే సమయం అని గుర్తు చేశారు. జట్టులో ఐక్యత ఉంటేనే అద్భుతాలు జరుగుతాయని గతేడాది ప్రదర్శనను ఉదాహరణగా చూపారు. క్రికెట్‌లో తప్పులు చేయడం సహజమని, కానీ పక్కా ప్రణాళికతో ఆడటం ముఖ్యమని పాంటింగ్ ప్లేయర్లకు హితబోధ చేశారు. ఎవరైనా క్యాచ్ వదిలేయవచ్చు లేదా బౌలర్ వైడ్ బాల్ వేయవచ్చు, అంత మాత్రాన కంగారు పడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఒక ఆటగాడు తన గేమ్ ప్లాన్ మీద నమ్మకంతో ఉండి, సరైన ఆలోచనతో ఆడుతున్నప్పుడు పొరపాట్లు జరిగితే అది పెద్ద సమస్య కాదని ఆయన అభిప్రాయపడ్డారు. టోర్నమెంట్ ఫలితాల మీద ఒత్తిడి పెంచుకోకుండా, ప్రతి రోజూ అనుసరించే పద్ధతి మీద దృష్టి పెడితే సక్సెస్ ఆటోమేటిక్ గా వస్తుందని పాంటింగ్ భరోసా ఇచ్చారు. గత ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ఫైనల్ వరకు దూసుకెళ్లింది. కానీ, నిర్ణయాత్మక పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) చేతిలో కేవలం 6 పరుగుల తేడాతో ఓడిపోయింది. దీంతో ఆర్సీబీ తన తొలి ఐపీఎల్ టైటిల్ గెలుచుకోగా, పంజాబ్ కింగ్స్ నిరాశతో వెనుదిరగాల్సి వచ్చింది. ఆ చేదు జ్ఞాపకాలను చెరిపివేసి, ఈసారి టైటిల్ సాధించడమే లక్ష్యంగా పంజాబ్ అడుగులు వేస్తోంది. అందుకే ఈసారి జట్టు కూర్పులో కూడా చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈసారి పంజాబ్ కింగ్స్ టీమ్ చాలా బలంగా కనిపిస్తోంది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో జట్టులో టాలెంటెడ్ ఆటగాళ్లు ఉన్నారు. బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్ ధాటిగా బంతులు వేయడానికి సిద్ధంగా ఉండగా.. మార్కస్ స్టోయినిస్, మార్కో జాన్సెన్ లాంటి ఆల్‌రౌండర్లు జట్టుకు వెన్నెముకగా నిలుస్తున్నారు. లోకీ ఫెర్గూసన్ వేగం, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, నెహాల్ వధేరాల మెరుపులు జట్టుకు అదనపు బలం. ఇవన్నీ చూస్తుంటే ఐపీఎల్ 2026లో పంజాబ్ కింగ్స్ ఒక బలమైన టైటిల్ ఫేవరెట్‌గా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది.



## పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు గాయం?

### ముంబై ఇండియన్స్‌లో టెన్షన్!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ మార్చి 28న ప్రారంభం కానుంది. ఐపీఎల్ ప్రారంభానికి కొన్ని రోజులు మాత్రమే ఉంది. సరిగ్గా ఈ సమయంలో ముంబై ఇండియన్స్‌ను టెన్షన్ పెట్టే ఒక వార్త వచ్చింది. స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై ఇంకా క్లారిటీ లేదు. ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలోని ముంబై తన మొదటి మ్యాచ్‌ను మార్చి 29న వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్ తో ఆడనుంది. జస్ప్రీత్ బుమ్రా ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన బౌలర్లలో ఒకడు. తన బౌలింగ్, యార్కర్లతో మ్యాచ్ స్వరూపాన్ని మార్చగలడు. అతడి బౌలింగ్‌లో దిగ్గజ బ్యాటర్లు కూడా మానసిక ఒత్తిడికి లోనవుతారు. ఇటువంటి పరిస్థితుల్లో అతడు నిజంగానే గాయపడ్డాడా, అందుకే ముంబై క్యాంపులోకి ఇంకా చేరలేదని ప్రచారం జరుగుతోంది. 2021 నుండి ఒక్కసారి కూడా ఫైనల్‌కు చేరుకోని ముంబై ఇండియన్స్‌కు బుమ్రా గాయం, ఫిట్‌నెస్ చాలా ముఖ్యమైన అంశం. ఐపీఎల్ 2026 కోసం ముంబై ఇండియన్స్ ఇప్పటికే ప్రాక్టీస్ మొదలుపెట్టింది. అయితే నివేదికల ప్రకారం, జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం కర్ణాటకలోని బీసీసీఐ ‘సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్’లో ఉన్నాడు. అందిన సమాచారం ప్రకారం, బుమ్రా ఇంకా ట్రైనింగ్ క్యాంప్‌లో చేరలేదు. అయితే బుమ్రా ఏదైనా గాయంతో బాధపడుతున్నారా లేదా కేవలం రొటీన్ చెకప్ కోసం అక్కడ ఉన్నాడా అనేదానిపై స్పష్టత లేదు. 2024 నుంచి హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. 2024లో జట్టు పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానానికే పరిమితమైంది. గతేడాది జట్టు ప్లేఆఫ్స్ వరకు చేరుకుంది కానీ, ఫైనల్‌కు కూడా చేరలేదు. ముంబై ఇండియన్స్ తన ఆరో టైటిల్ కోసం కొన్నేళ్లుగా ఎదురుచూస్తోంది. ఆ 5 ఐపీఎల్ టైటిల్స్ రోహిత్ శర్మ కెప్టెన్సీలో ముంబై సాధించింది. జస్ప్రీత్ బుమ్రా 2013 నుండి ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్నాడు. బుమ్రా ఐపీఎల్ లో 145 మ్యాచ్‌ల్లో 183 వికెట్లు పడగొట్టాడు. ఇందులో రెండుసార్లు 5 వికెట్ల ప్రదర్శన చేశాడు.

**ముంబై ఇండియన్స్ ఆటగాళ్లు**

రోహిత్ శర్మ, క్వింటన్ డి కాక్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, రాబిన్ మింజ్, షెర్ఫాన్ రూథర్‌ఫర్డ్, ర్యాన్ రికెల్టన్, డానిష్ మలేవార్, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), రాజ్ బావా, మిచెల్ సాంట్నర్, నమన్ ధీర్, అథర్వ అంకోలేకర్, కార్బిన్ బాష్, విల్ జాక్స్, మయాంక్ రావత్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్, మయాంక్ మార్కండే, అశ్విని కుమార్, దీపక్ చాహర్, రఘు శర్మ, మహమ్మద్ ఇజార్, అల్లా గఫన్జర్.




# వారి జ్ఞాపకార్థం సీట్లు రిజర్వ్

గత ఏడాది ఐపీఎల్ టైటిల్ గెలిచిన సంబరాల్లో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. వారికి కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఘన నివాళి అర్పించనున్నాయి. ఆ విషాద ఘటనలో మరణించిన వారి జ్ఞాపకార్థం స్టేడియం లోపలి ప్రధాన ద్వారం వద్ద ఒక ప్రత్యేక స్మారక ఫలకాన్ని ఏర్పాటు చేశాయి. దానికి తోడుగా ప్రాణాలు కోల్పోయిన ఆ 11 మందికి గుర్తుగా స్టేడియంలో 11 సీట్లను శాశ్వతంగా రిజర్వ్ చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు సమాచారం. న్యూస్18 ఇంగ్లీష్ కథనం ప్రకారం.. భవిష్యత్తులో జరిగే ఐపీఎల్, అంతర్జాతీయ మ్యాచ్‌లకు సైతం ఆ సీట్లను టికెట్ల రూపంలో విక్రయించరు.

మృతుల పట్ల అత్యున్నత గౌరవసూచకంగా ఆ ప్రదేశాన్ని పూర్తిగా ప్రత్యేకంగా ఉంచుతారు. ఆటను ప్రాణంగా ప్రేమించే అభిమానుల కోసం ఫ్రాంచైజీ, క్రికెట్ బోర్డు కలిసి ఇలాంటి ఒక భావోద్వేగ నిర్ణయం తీసుకోవడం క్రీడా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తమ తొలి కప్పును ముద్దాడిన ఆనందంలో ఉన్న ఆర్సీబీ జట్టుకు, అభిమానులకు ఆ నాటి సంఘటన తీరని శోకాన్ని మిగిల్చిందని క్రీడా పండితులు విశ్లేషిస్తున్నారు. స్మారక ఫలకం ఏర్పాటు చేసిన విషయాన్ని కర్ణాటక క్రికెట్ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ ప్రసాద్ అధికారికంగా ధృవీకరించారు. అయితే సీట్ల రిజర్వేషన్ అంశంపై ఆయన స్పష్టత ఇవ్వలేదు. ఆ విషాద ఘటనను తలుచుకుంటేనే ఇప్పటికీ ఎంతో బాధగా ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా మేనేజింగ్ కమిటీ, ఇతర భాగస్వాములతో కలిసి ఆ 11 మంది మృతుల జ్ఞాపకాలను గౌరవించాలని చర్చించినట్లు తెలిపారు. పాత గాయాలను రేపడం తమ ఉద్దేశం కాదని, క్రికెట్ కోసం ప్రాణాలు వదిలిన ఆ అమాయక అభిమానులను ఎప్పటికీ గుర్తుంచుకోవాలనే ఉద్దేశంతోనే ఈ స్మారక ఫలకాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

ఐపీఎల్ 2026 సీజన్ మార్చి 28న అట్టహాసంగా ప్రారంభం కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న ఆర్సీబీ తమ తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు చిన్నస్వామి స్టేడియంలో మృతుల జ్ఞాపకార్థం ఒక నిమిషం పాటు మౌనం పాటించనున్నారు. అదే సమయంలో మైదానంలోని భారీ స్క్రీన్లపై ఆ 11 మంది పేర్లను ప్రదర్శిస్తారు. మరోవైపు గత ఏడాది జరిగిన చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భద్రతా పరంగా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం స్టేడియంలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఒక మాక్ డ్రిల్ నిర్వహించారు. గురువారం నాడు సుమారు 500 మంది వాలంటీర్లతో మ్యాచ్ రోజు వాతావరణాన్ని తలపించేలా మరో భారీ మాక్ డ్రిల్ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇటీవల కర్ణాటక ప్రభుత్వం నియమించిన ప్రత్యేక నిపుణుల కమిటీ చిన్నస్వామి స్టేడియంలో భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించింది. అన్నీ సక్రమంగా ఉన్నాయని నిర్ధారించిన తర్వాతే ఐపీఎల్ 2026 మ్యాచ్‌ల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాబోయే సీజన్‌లో ఆర్సీబీ తమ సొంత గడ్డపై మొత్తం ఏడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా, అందులో ఐదు మ్యాచ్‌లకు చిన్నస్వామి స్టేడియం ఆతిథ్యం ఇస్తుంది. మిగిలిన రెండు మ్యాచ్‌లను రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ స్టేడియంలో ఆడుతారు. అదనపు సమాచారాన్ని పరిశీలిస్తే.. 17 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆర్సీబీ తొలిసారిగా ఐపీఎల్ కప్పు గెలవడంతో ఉద్వేగానికి లోనైన లక్షలాది మంది అభిమానులు ఒక్కసారిగా స్టేడియం వైపు దూసుకురావడమే ఆనాటి తొక్కిసలాటకు ప్రధాన కారణం. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా క్రౌడ్ మేనేజ్‌మెంట్, బారికేడింగ్ వ్యవస్థను ప్రభుత్వం మరింత పటిష్టం చేసింది.




## శ్రేయస్ అయ్యర్ టీమిండియా తదుపరి టీ20 కెప్టెన్

### మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా అభిప్రాయం

ఐపీఎల్ 2026 సీజన్‌లో కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ మెరుగైన ప్రదర్శన కనబరిస్తే టీమిండియా తదుపరి టీ20 సారథిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా అభిప్రాయపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2028లో టీమిండియాను నడిపించే అవకాశాన్ని కూడా అయ్యర్ అందుకోవచ్చని జోస్యం చెప్పాడు. 2028 ఒలింపిక్స్ వరకే సూర్యకుమార్ యాదవ్ టీమిండియా టీ20 కెప్టెన్‌గా కొనసాగుతాడని, ఆ ఈవెంట్ తర్వాత టీమిండియా మేనేజ్‌మెంట్ కొత్త కెప్టెన్‌ను అన్వేషించే అవకాశం ఉందన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్ నేపథ్యంలో జియో హాట్‌స్టార్ షోలో మాట్లాడిన ఆకాష్ చోప్రా.. అయ్యర్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. ‘శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీ కెరీర్ ఢిల్లీ క్యాపిటల్స్‌తో మొదలైంది. ఢిల్లీ క్యాపిటల్స్‌ను ప్లే ఆఫ్స్ చేర్చిన అయ్యర్.. కేకేఆర్‌కు టైటిల్ అందించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు తీసుకెళ్లాడు. ఐపీఎల్ 2021 సమయంలో అయ్యర్ గాయపడగా..రిషభ్ పంత్‌ను ఢిల్లీ కెప్టెన్‌ను చేసింది. ⁻

## రింకూ సింగ్‌కు ప్రభుత్వ ఉద్యోగం!

టీమిండియా సెన్సేషన్ రింకూ సింగ్‌కు ప్రభుత్వ ఉద్యోగం ఖరారైనట్లు తెలుస్తోంది. ఉత్తర ప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం రింకూ సింగ్‌ను రీజినల్ స్పోర్ట్స్ ఆఫీసర్‌గా నియమించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 గెలుచుకున్న భారత జట్టులో రింకూ కనబరిచిన అద్భుత ప్రదర్శనతో పాటు అతని అంకితభావానికి గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉద్యోగం ఇవ్వనున్నట్లు ఇండియా టుడే పేర్కొంది. ఈ మెగా టోర్నీ సమయంలోనే రింకూ సింగ్ తండ్రి మరణించిన సంగతి తెలిసిందే. భారత జట్టు తరఫున టీ20 ప్రపంచకప్ ఆడుతూనే రింకూ సింగ్.. గ్రేటర్ నోయిడాలో క్యాన్సర్‌తో చికిత్స పొందిన తన తండ్రి వద్దకు నిరంతరం ప్రయాణాలు చేయాల్సి వచ్చింది. చివరకు ఆయన మరణించినా.. రింకూ సింగ్ కార్యక్రమాలను ముగించుకొని వెంటనే జట్టులో చేరాడు. ఉత్తరప్రదేశ్‌లో రీజినల్ స్పోర్ట్స్ ఆఫీసర్ పోస్ట్ గ్రూప్–ఏ కిందికి వస్తుంది. జీతం, అలవెన్సులతో కలిపి రూ.56,100 నుంచి రూ.1,77,500 చేతికి అందుతుంది. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో అద్భుత ప్రదర్శన కనబరిచిన తమ క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు నగదు బహుమతులు, ప్రతిష్టాత్మక క్రీడా పురస్కారాలను అందజేస్తామని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. లోక్ భవన్‌లో జరిగే సన్మాన వేడుకలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ నియామక పత్రాలను అందజేస్తారు.



సాక్ష్యం
CINEMA
హైదరాబాద్
బుధవారం 25 మార్చి 2026


# 'బ్యాండ్ మేళం' సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను..

### ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు

'కోర్ట్'తో బ్లాక్ బస్టర్ పెయిర్‌గా నిలిచిన హర్ష్ రోషన్, శ్రీదేవీ జంట మళ్లీ 'బ్యాండ్ మేళం' అంటూ ఆడియెన్స్ ముందుకు రానుంది. బ్లాక్ బస్టర్ రచయిత కోన వెంకట్ నిర్మాణ సారథ్యంలో ఈ చిత్రం రూపు దిద్దుకుంది. మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ మీద కావ్య, శ్రావ్య ఈ మూవీని నిర్మించారు. సతీష్ జవ్వాజీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాని మార్చి 26న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో సోమవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టార్ రైటర్ విజయేంద్ర ప్రసాద్, సెన్సేషనల్ డైరెక్టర్స్ వివి వినాయక్, బాబీ, నటుడు, నిర్మాత బండ్ల గణేష్, ఆస్కార్ గ్రహీత చంద్రబోస్, కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు, ప్రముఖ నిర్మాత సురేష్ బాబు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ ఈవెంట్‌లో.. కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు మాట్లాడుతూ .. "బ్యాండ్ మేళం' ఈవెంట్‌కి పెద్దలందరూ ఎన్నో ఆశీస్సులు ఇచ్చారు. అవన్నీ నిజం అవ్వాలని కోరుకుంటున్నాను. 'స్వాగ్' మూవీలో రోషన్ నా కొడుకుగా చేశాడు. టాలెంట్ ఉన్న రోషన్ పెద్ద హీరో అవుతాడని అప్పుడే చెప్పా. ఈ మూడేళ్లలోనే 'కోర్ట్', 'బ్యాండ్ మేళం' వంటి చిత్రాలు వచ్చాయి. 'కోర్ట్'లో శ్రీదేవీ చక్కగా నటించారు. ఈ కాకినాడ అమ్మాయికి మరిన్ని మంచి ఆఫర్స్ రావాలని కోరుకుంటున్నాను. విజయ్ బుల్గానిన్ మ్యూజిక్‌కి నేను పెద్ద ఫ్యాన్‌ని. డైరెక్టర్ సతీష్‌కి ఆల్ ది బెస్ట్. 'బ్యాండ్ మేళం' క్లైమాక్స్ గురించి అందరూ చెబుతున్నారు. ఈ మూవీని చూస్తుంటే పాజిటివ్ వైబ్స్ కనిపిస్తున్నాయి. ఈ సినిమా





పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. కోన గారికి సినిమా అంటే ప్రాణం, పిచ్చి. ఆయనకు సినిమాలే ప్రాణం. ఆయనలాంటి ప్యాషనేట్ ప్రొడ్యూసర్‌ని చాలా అరుదుగా చూస్తుంటాం. ఆయన ఇంకా ఇలాంటి మంచి చిత్రాల్ని తీస్తూ, ఎంతో మంది కొత్త ఆర్టిస్టుల్ని, దర్శకుల్ని పరిచయం చేస్తూ ఉండాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ బాబీ మాట్లాడుతూ .. 'కోన వెంకట్ గారి సినిమా అంటే అది మా సినిమానే. ఆయనకు కథల పట్ల మంచి అభిరుచి ఉంటుంది. కోన గారు ఈ మూవీ కోసం విపరీతంగా ప్రమోషన్స్ చేశారు. అన్ని ఊర్లలో ఆయనే కనిపిస్తున్నారు. నేను కోన గారితో కలిసి 'అదుర్స్'కి పని చేశాను. నేను, కోన గారు ఎప్పుడూ సింక్‌లో ఉంటాం. టీజర్ చూసిన తరువాత రోషన్ చాలా పెద్ద హీరో అవుతాడని నాకు అనిపించింది. సురేష్ బాబు ఓ మూవీని చూసి అద్భుతంగా విశ్లేషిస్తుంటారు. ఈ సినిమాని చూసి సురేష్ బాబు గారు కూడా రోషన్‌ను మెచ్చుకున్నారు. శ్రీదేవీ జర్నీ ఎంతో మందికి స్ఫూర్తి. మార్చి 26న ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ కాబోతోంది. కోన గారి కాంపౌండ్‌లో పడటం సతీష్ అదృష్టం. విజయ్ ఎప్పుడూ మంచి ఆల్బమ్స్, మ్యూజిక్ ఇస్తారు. మొదటి సారిగా కోన గారు తన కూతుర్ల పేరు మీదుగా ఈ మూవీని నిర్మించారు. ఈ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. ప్రముఖ నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ .. 'కోన గారు నాకు ఈ మూవీని చూపించారు. సతీష్ ఈ సినిమాని అద్భుతంగా రూపొందించారు. రోషన్, శ్రీదేవీ చక్కగా నటించారు. ఫ్రెండ్స్ గ్రూపులోని వారు చాలా నవ్వించారు. 'బ్యాండ్ మేళం' టీంకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు. స్టార్ రైటర్ విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ .. 'కోన వెంకట్ గారు ఎవ్వరూ ఏ సాయం అడిగినా వెంటనే చేసేస్తారు. అలాంటి మంచి మనిషి ఆధ్వర్యంలో తీసిన 'బ్యాండ్ మేళం' బాగానే వచ్చి ఉంటుందని భావిస్తున్నాను. ఈ మూవీ మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. మార్చి 26 నుంచి అందరి గుండెల్లో 'బ్యాండ్ మేళం' సౌండ్ మోగాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

స్టార్ డైరెక్టర్ వివి వినాయక్ మాట్లాడుతూ .. "బ్యాండ్ మేళం'లో రోషన్ చేసిన చాలా సీన్స్ నాకు నచ్చాయి. ఈ మూవీ మంచి విజయం సాధించాలి. శ్రీదేవీకి మంచి పేరు రావాలి. దర్శకుడు సతీష్‌కు పెద్ద సక్సెస్ రావాలి. కోన వెంకట్ గారు ఎవ్వరి దగ్గరి నుంచి ఏమీ ఆశించకుండా అందరికీ సాయం చేస్తుంటారు. కోన గారు మొదటి సారిగా 'సాంబ' సినిమాకి ఫుల్ లెంగ్త్ డైలాగ్స్ రాశారు. ఆయనతో ఉంటే టైం అన్నదే తెలీదు. నాకు 'అదుర్స్' లాంటి మంచి కథను ఇచ్చిన కోన గారికి ఎప్పుడూ విజయాలే దక్కాలి. 'బ్యాండ్ మేళం' చిత్రానికి పెద్ద విజయం దక్కాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. నటుడు, నిర్మాత బండ్ల గణేష్ మాట్లాడుతూ .. 'కోన వెంకట్ గారు ఎంతో మంది దర్శకుల్ని, ఆర్టిస్టుల్ని ఇండస్ట్రీలోకి తీసుకు వచ్చారు. కోన వెంకట్ గారు తనకున్న ప్రాపర్టీలను అమ్మి 'బ్యాండ్ మేళం'ని తీశారు. ఆయనకు సినిమాలంటే అంత పిచ్చి, ప్యాషన్, ప్రాణం. హర్ష్ రోషన్ చాలా కష్టపడుతున్నాడు. రోషన్ పెద్ద హీరో అవ్వాలని కోరుకుంటున్నాను. 'బ్యాండ్ మేళం' బ్లాక్ బస్టర్ హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

# 'రాకాస' థియేట్రికల్‌గా ఎక్స్‌పీరియెన్స్ చేయాల్సిన చిత్రం

## – దర్శకురాలు మానస శర్మ

జీ స్టూడియోస్ సమర్పణలో నిహారిక కొణిదెల తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి 'రాకాస' మూవీని నిర్మించారు. మానస శర్మ తెరకెక్కించిన ఈ చిత్రంలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్, టీజర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్ అంతా కూడా అందరినీ ఆకట్టుకుంది. ఇక తాజాగా ఈ చిత్ర




విశేషాల్ని పంచుకునేందుకు దర్శకురాలు మానస శర్మ మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన సంగతులివే..

**మీ నేపథ్యం గురించి చెప్పండి?**

మానస శర్మ : మాది శ్రీకాకుళం. నేను మొదటగా యూట్యూబ్‌లో 'మ్యాడ్ హౌస్' చేశాను. ఆ తరువాత 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి క్రియేటర్, రైటర్‌గా పని చేశాను. ఆ తరువాత 'బెంచ్ లైఫ్' సిరీస్‌ని చేశాను. ఇది నాకు నాలుగో ప్రాజెక్ట్. ఫాంటసీ, అడ్వెంచర్‌లతో తీసిన 'రాకాస' చాలా కొత్తగా ఉండబోతుంది.

**'రాకాస'లో ప్రధాన అంశం ఏంటి?**

మానస శర్మ : 'రాకాస'ని ఫాంటసీ, అడ్వెంచర్, కామెడీ జానర్లో తీశాం. ఇప్పటికే అందరూ మా టీజర్‌ని చూసి ఉంటారు. త్వరలోనే ట్రైలర్ రానుంది. అప్పుడు మా సినిమా గురించి ఇంకా చాలా క్లియర్‌గా తెలుస్తుంది. కామెడీని ప్రధాన అంశంగా, కొద్దిగా హారర్ ఎలిమెంట్స్‌తో పూర్తి ఫాంటసీ, అడ్వెంచర్‌గా ఈ మూవీని తీశాం.

**సంగీత్ శోభన్ ఈ కథలోకి ఎలా వచ్చారు?**

మానస శర్మ : 'రాకాస' కథని ముందుగా నెట్ ఫ్లిక్స్‌లో సిరీస్ కోసం చెప్పాను. ఆ టైంలోనే ఈ కథను సంగీత్ విన్నారు. ఆయనకి కూడా కథ చాలా నచ్చింది. అలా ఈ ప్రాజెక్ట్‌లోకి సంగీత్ వచ్చారు. సంగీత్ అద్భుతమైన నటుడు. మంచి వ్యక్తి. అతని కామెడీ టైమింగ్ అంటే నాకు చాలా ఇష్టం.

**'రాకాస' చిత్రీకరణలో ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి?**

మానస శర్మ : వెబ్ సిరీస్‌కి, సినిమాకి ఒకే రకమైన ఛాలెంజ్ ఉంటుంది. మేకింగ్ ఒకేలా ఉంటుంది.. రైటింగ్‌లోనే తేడా ఉంటుంది. షూటింగ్ పరంగా, చిత్రీకరణ సమయంలో ఎలాంటి తేడాలుండవు. ఈ సినిమా అవుట్ పుట్ నిహారిక గారికి నచ్చాలని నేను మరింత బాధ్యతగా పని చేశాను. ఈ కథని పదిహేను నిమిషాలు నెరేట్ చేసిన తరువాత నిహారిక గారికి చాలా కాన్ఫిడెంట్ వచ్చేసి ఓకే చెప్పారు.

**నయన్ సారిక గురించి చెప్పండి?**

మానస శర్మ : నయన్ సారిక మంచి నటి. డైరెక్టర్ ఏం చెబితే అది చేస్తారు. ఆల్రెడీ నేను ఇది వరకే ఆమెతో పని చేసి ఉన్నాను. ఆమె టాలెంట్, యాక్టింగ్ చూసే ఈ చిత్రంలోకి తీసుకున్నాం. ఆమె పాత్రని ప్రేక్షకులంతా ఇష్టపడతారు.

**బడ్జెట్ పెరిగిందని అంటున్నారు? దాని గురించి చెప్పండి?**

మానస శర్మ : ముందు నుంచీ మేం బడ్జెట్‌లోనే సినిమా తీయాలని అనుకున్నాం. అయితే ఏ మూవీకి అయినా సరే కొంచెం అటూ ఇటూగానే అవుతుంది. కానీ టీం అంతా ముందే అనుకుని ఉండటంతో చాలా వరకు లిమిట్‌లోనే ఉన్నాం.

**'రాకాస'లో కొత్తగా ఏం ఉండబోతోంది?**

మానస శర్మ : 'రాకాస' థియేట్రికల్‌గా ఎక్పీర◌ియెన్స్ చేయాల్సిన చిత్రం. కథ పూర్తిగా ఫిక్షన్.
అన్ని పాత్రలు అందరినీ ఆకట్టుకుంటాయి. ఓ అందమైన చందమామ కథలా ఉంటుంది. విజువల్‌గా, సౌండింగ్ పరంగా ఈ మూవీ అందరినీ ఆకట్టుకుంటుంది.

**వీఎఫ్ఎక్స్ పనుల వల్ల సినిమా ఆలస్యం కాలేదా?**

మానస శర్మ : 'రాకాస' సెకండాఫ్‌లో ఎక్కువగా వీఎఫ్ఎక్స్ ఉంటుంది. అందుకే మేం ముందుగా సెకండాఫ్ షూట్ చేశాం. ఒక పక్క వీఎఫ్ఎక్స్ వర్క్స్ జరుగుతూ ఉంటే.. ఫస్ట్ హాఫ్‌ని షూట్ చేశాం. అలా మాకు టైం కలిసి వచ్చింది.

**అనుదీప్ గారి మ్యూజిక్ గురించి చెప్పండి?**

మానస శర్మ : నిహారిక గారు అనుదీప్ గారిని సజెస్ట్ చేశారు. అనుదీప్ మాకు అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఇప్పటికే టీజర్‌కు ఆయన ఇచ్చిన ఆర్ఆర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆయన ఈ చిత్రానికి ప్రధాన బలం.

**నిర్మాత నిహారిక గారి గురించి చెప్పండి?**

మానస శర్మ : నిహారిక గారితో నాకు మంచి అనుబంధం ఉంది. పింక్ ఎలిఫెంట్‌లో ప్రాజెక్టులు ఎప్పుడూ ఆలస్యం అవ్వవు. అన్నీ కూడా చాలా ఫాస్ట్‌గా జరిగిపోతోంటాయి. 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'ని తొమ్మిది నెలల్లో పూర్తి చేశాం. 'కమిటీ కుర్రోళ్లు' ఏడాదిన్నరలో రిలీజ్ అయింది. నిహారిక గారు మంచి నిర్మాత. ఆమె అన్నింటినీ బ్యాలెన్స్ చేస్తారు.

**ఫ్యూచర్ ప్రాజెక్టుల గురించి చెప్పండి?**

మానస శర్మ : ప్రస్తుతం కొన్ని కథలు, ఐడియాలు ఉన్నాయి.
ఏ ప్రాజెక్ట్ చేసినా కూడా అందులో కామెడీ ప్రధానంగా,ఎంటర్టైన్మెంట్ ఉండేలా చూసుకుంటాను. 'రాకాస' తరువాత వాటి గురించి చెబుతాను.

# దురంధర్-2 కు రజనీకాంత్ ప్రశంసలు

తాజా బ్లాక్‌బస్టర్ 'ధురంధర్ 2'పై సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సృష్టిస్తోన్న ప్రభంజనాన్ని చూసి.. ఆదిత్య ధర్ పనితీరును మెచ్చుకుంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆదిత్యను 'బాక్సాఫీస్ కా బాప్' అని ప్రశంసించడమే కాకుండా సినిమా అద్భుతంగా ఉందని



రజనీకాంత్ కొనియాడారు. ఈ సందర్భంగా హీరో రణవీర్ సింగ్, చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. ప్రతి భారతీయుడు చూడాల్సిన సినిమా అని అన్నారు. రజనీకాంత్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తలైవా పోస్ట్‌కు ఆదిత్య ధర్ ఎమోషనల్ రిప్లై పెట్టారు. 'మేమందరం వినోదం అనే పదానికి మీ ఒక్కరినే బెంచ్‌మార్క్‌గా చూస్తూ పెరిగాము. దశాబ్దాలుగా మమ్మల్ని విజిల్స్ వేయించేలా, నవ్వించేలా, భావోద్వేగానికి గురయ్యేలా.. మీరు వినోదానికి అసలైన అర్థం చెప్పారు. ఇప్పటికీ అదే స్టైల్.. అదే గ్రేస్‌తో మీరు చేస్తున్న మ్యాజిక్ అద్భుతం. అలాంటిది మీరు 'ధురందర్ 2'ను తప్పక చూడాల్సిన చిత్రం అని చెప్పడం నా జీవితంలో అతిపెద్ద 'సూపర్‌స్టార్' మూమెంట్‌గా అనిపిస్తోంది. పెద్ద కలలు కనేలా మమ్మల్ని ప్రోత్సహించిన వ్యక్తి నుంచి అందిన ఈ ప్రశంస ఒక వరంలా ఉ ంది. మీ మాటలకు నా హృదయం ఉ ప్పొంగుతోంది' అని దర్శకుడు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. మార్చి 19న విడుదలైన 'ధురంధర్ 2' చరిత్ర సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం ఇప్పటికే రూ.750 కోట్ల మార్కును దాటి రికార్డులు తిరగరాస్తోంది. రజనీకాంత్‌తో పాటు అల్లు అర్జున్, మహేశ్ బాబు, నాగార్జున వంటి ఇతర అగ్ర తారలు కూడా ఈ సినిమాపై ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే.




# పెద్ది టీజర్ కోసం అభిమానుల ఆసక్తి

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది' పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో చరణ్ రఫ్ అండ్ మాస్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇటీవల విడుదలైన ఈ సినిమా రెండో సింగిల్ 'రై రై రా రా' సోషల్ మీడియాలో సంచలనం సృష్టించగా.. ముఖ్యంగా రామ్ చరణ్ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. మరోవైపు ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం గచ్చిబౌలి స్టేడియంలో క్రూషియల్ షెడ్యూల్‌తో బిజీగా ఉంది చిత్ర యూనిట్. నాలుగు రోజుల పాటు ఈ షెడ్యూల్ షూటింగ్ జరగనుందని సమాచారం. ఇక పెద్ది సినిమా నుంచి టీజర్ రిలీజ్‌కు రెడీ అవుతున్నారు మేకర్స్. అఫీషియల్ కన్ఫర్మేషన్ లేకపోయినా, రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న పెద్ది టీజర్ విడుదలయ్యే అవకాశం ఉంది. అయితే, చరణ్ బర్త్ డేకి మరో మూడు రోజుల సమయం మాత్రమే ఉంది. కానీ, ఇప్పటి వరకు పెద్ది టీమ్ నుంచి టీజర్ గురించి ఎలాంటి అప్డేట్ లేదు. మెగాభిమానులు మాత్రం ఈసారి తమ అభిమాన హీరో బర్త్ డేని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకోబోతున్నారు. మార్చి 26 సాయంత్రం నుంచి హైదరాబాద్ శిల్పకళా వేదికలో గ్రాండ్ ఈవెంట్ ఎ÷–లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు రామ్ చరణ్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని గ్రాండ్ సక్సెస్ చేయడానికి సిద్ధమవుతున్నారు.

# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన మోహన్‌లాల్

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ తన వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా తన పేరు, గొంతు, ఫోటోలు, సంతకం లేదా తన నటనకు సంబంధించిన ప్రత్యేకమైన హావభావాలను వాణిజ్య ప్రయోజనాల కోసం ఏ ఒక్కరూ వాడుకోకుండా చూడాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించి తన రూపాన్ని మార్చడం , తన గొంతును అనుకరిస్తూ తప్పుడు ప్రకటనలు చేయడం వంటివి తన గౌరవానికి భంగం కలిగిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిజిటల్ ఎ÷–లాట్‌ఫారమ్‌లు, అనామక వ్యక్తులు తన 'మోహన్ లాల్' అనే బ్రాండ్‌ను అక్రమంగా వాడుకోకుండా వెంటనే స్టే ఇవ్వాలని ఆయన న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే జస్టిస్ జ్యోతి సింగ్ నేతృత్వంలోని బెంచ్ ఈ పిటిషన్‌ను విచారించనుంది. గతంలో బాలీవుడ్ దిగ్గజాలు అమితాబ్ బచ్చన్, అనిల్ కపూర్, సోనాక్షి సిన్హాతో పాటు టాలీవుడ్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ కూడా తమ ఇమేజ్ దుర్వినియోగం కాకుండా ఇదే తరహాలో ఢిల్లీ హైకోర్టు నుండి రక్షణ పొందిన విషయం తెలిసిందే. కోర్టు గనుక మోహన్ లాల్‌కు అనుకూలంగా తీర్పునిస్తే, ఆయన అనుమతి లేకుండా ఆయన బొమ్మలతో టీ-షర్టులు అమ్మడం, మీమ్స్‌లో వాణిజ్య ప్రకటనలు జోడించడం లేదా ఆయన గొంతుతో ంఎ వీడియోలు సృష్టించడం వంటివి చట్టరీత్యా నేరాలుగా పరిగణించబడతాయి. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'దృశ్యం 3' సినిమా కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.



# ప్రాజెక్ట్ హెయిల్ మేరీ' కోసం ఒకటైన గ్లోబల్ స్టార్స్ - హృతిక్ రోషన్, ర్యాన్ గాస్లింగ్ ప్రత్యేక సంభాషణ

ఇండియన్ సూపర్ స్టార్ హృతిక్ రోషన్, హాలీవుడ్ స్టార్ ర్యాన్ గాస్లింగ్ మొదటిసారిగా ఒక ఎక్స్‌క్లూజివ్ వర్చువల్ సంభాషణ ద్వారా ఒకటయ్యారు. స్పేస్, సైన్స్, సినిమాలపై తమకున్న ఆసక్తిని పంచుకుంటూ ఈ ఇద్దరు గ్లోబల్ ఐకాన్స్ చేసిన ఈ ముఖాముఖి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. వీరి చర్చ ప్రధానంగా రాబోయే సైన్స్ ఫిక్షన్ చిత్రం "ప్రాజెక్ట్ హెయిల్ మేరీ" చుట్టూ సాగింది. ఈ సందర్భంగా హృతిక్ రోషన్ నటించిన సూపర్ హిట్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'కోయి... మిల్ గయా'కి ఈ కొత్త చిత్రానికి ఉన్న భావోద్వేగపరమైన పోలికలను వారు గుర్తుచేసుకున్నారు. ఒకరి ప్రతిభను మరొకరు ప్రశంసించుకోవడమే కాకుండా, భవిష్యత్తులో కలిసి పనిచేసే అవకాశాలపై కూడా వారు సూచనలు ఇచ్చారు. ఫిల్ లార్డ్, క్రిస్టోఫర్ మిల్లర్ దర్శకత్వం వహించిన 'ప్రాజెక్ట్ హెయిల్ మేరీ' చిత్రంలో ర్యాన్ గాస్లింగ్ మెమరీ లాస్ కి గురైన రైలాండ్ గ్రేస్ పాత్రను పోషించారు. శాండ్రా హుల్లెర్, లియోనెల్ బాయిస్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. అమెజాన్ MGM స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ పంపిణీ చేస్తోంది. ఈ సినిమా మార్చి 26, 2026న ఇంగ్లీష్, హిందీ, తమిళ్, తెలుగు భాషల్లో భారతదేశ వ్యాప్తంగా IMAX, అలాగే ఇతర ప్రీమియం ఫార్మాట్లలో భారీ ఎత్తున విడుదల కానుంది.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756